సంపుటం 18 సంచిక 176 రిజిస్టరు నెం- H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 7—7—1960 గురువారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు నయా పైసలు

101189

అమెరికన్ ఆస్తుల స్వాధీనానికి క్యూబాలో బిల్లు ఆమోదం

హవానా, జులై 6: క్యూబాలోని అమెరికన్ సంస్థలు, అమెరికన్ వ్యక్తుల ఆస్తుల్ని జాతీయ ప్రయోజనం దృష్ట్యా ఎప్పుడవసరమైతే అప్పుడు స్వాధీన పరుచుకోడానికి వీలుగా డా॥ ఫిడెల్ కాస్ట్రో ప్రభుత్వం నేడొక బిల్లును ఆమోదించింది. రష్యన్ క్రూడాయిల్‌ను శుద్ధి పరచ నిరాకరించినందున అమెరికా, బ్రిటిష్-డచ్ శుద్ధి కర్మాగారాల్ని క్యూబా ప్రభుత్వం గతవారంలో స్వాధీన పరుచుకున్నది. ఇంతేకాక యిప్పుడు మరినల్గురు విదేశాల్లోని క్యూబా రాయబారులు బర్తరఫ్ చేయబడ్డారు.

బ్రిటిష్ కార్మిక నాయకుడు అనూరిన్ బెవాన్ మృతి

లండన్, జులై 6

బ్రిటిష్ కార్మికపక్ష నాయకుడు అనూరిన్ బెవాన్ [62] యీవేళ సాయంత్రం 4 10 లకు మరణించారు. రాజకీయాల్లో ఆయనతో పాటు పాల్గొంటున్న భార్య మిస్ జెన్నీలీ ప్రక్కనే ఉంది ఆయన గత వారం రోజులుగా తీవ్రఅనారోగ్యానికి గురయ్యాడు. బెవాన్ మృతికి సంతాపం వెల్లడిస్తూ అర్ధరాత్రి పార్లమెంటు నలుమూలల నుండి విచార ప్రకటనలు కావించబడ్డాయి. పలువురు ప్రముఖ నాయకులు సంతాప తెలియపరిచారు.

సమ్మెలో చేరనివారికీ, కేంద్ర సంస్థలకూ గట్టి పోలీసు రక్షణ

దున్నేవారికి భూమి లభింప జేయడమే యీబిల్లు ఆశయం

బిల్లులోని మినహాయింపుల్ని సమర్థిస్తూ శాసన సభలో శ్రీ కె. వి. రంగారెడ్డి వివరణ

నేడే భూసంస్కరణల బిల్లు రెండో పఠనం ప్రారంభం

హైదరాబాదు, జూలై 6

ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో భూమి పరిమితి బిల్లుపై జరిగిన ఐదు రోజుల సాధారణ చర్చకు జవాబిస్తూ "బిల్లు చాల సరళమైనదీ, న్యాయమైనదీ" అని వర్ణించారు. మిగతా రాష్ట్రాలలోని భూసంస్కరణల బిల్లుకంటె మిన్నగా ఉందన్నారు. "దున్నేవానికే భూమి" అనేదే యీబిల్లులో యిమిడిఉన్న సూత్రమన్నారు.

"దారిద్ర్య నిర్మూలన మన ఆశయం. అంటే దారిద్ర్య పంపిణీ కాదు. అదేవిధంగా ఉత్పత్తిని అధికం చేయడంగాని జాతీయ ఆదాయాన్ని తగ్గించడం మన ఆశయంకాదు. భూ సమస్యను పరిష్కరించినంతమాత్రాన దారిద్ర్యాన్ని నిర్మూలించలేము" అని మంత్రి అన్నారు. ఈ బిల్లు భూస్వాముల్నిగాని, కౌలు దార్లనుగాని నాశనం చేయడానికి లేక వారికి హాని కల్గించడానికి ఉద్దేశించబడింది కాదన్నారు.

కౌలుదార్లకు పట్టాహక్కుల్ని కల్గించడానికి ఉద్దేశించబడిన కౌలుదారిబిల్లు జూలై 15 న శాసనసభలో ప్రతిపాదించబడుతుందని మంత్రి ప్రకటించారు. హైదరాబాదు భూసంస్కరణల చట్టంవలన తెలంగాణ రైతులకు లోగడనే వచ్చిన హక్కులు ఈబిల్లువలన పోవని మంత్రి హామీ యిచ్చారు.

కమతాల మార్పిడి బిల్లు

కమతాల మార్పిడులను ధ్రువపరిచే మరో బిల్లు సిద్ధమైనదనీ, త్వరలో గజిట్‌లో ప్రచురించ బడుతుందనీ మంత్రి అన్నారు. ఈబిల్లు వచ్చేముందు యింతకు ముందు జరిగిన మార్పుల్ని ప్రశ్నించరాదనీ, ప్రస్తుత పరిస్థితిని మార్చరాదనీ ఉత్తర్వులు చేయబడినవి.

"కాంగ్రెసు కమ్యూనిస్టు పథంలో నడుస్తున్నదని స్వతంత్ర పార్టీ సభ్యులు, స్వతంత్ర పార్టీ విధానంలో నడుస్తున్నదని కమ్యూనిస్టులు అంటున్నారు. మేము సరియైన మార్గంలోనే నడుస్తున్నామని యిదిస్పష్టం చేస్తున్నది" అని మంత్రి అన్నారు.

భూమి పరిమితి

పరిమితికి సంబంధించిన అంశాలపై వచ్చిన విమర్శల్ని మంత్రి ప్రస్తావించి పరిమితి ముందు సంకల్పించిన రు 5400 నుండి రు. 8600 (వార్షికాదాయము)కు తగ్గించబడటంవలన యిది ముందు బిల్లుకంటె విప్లవాత్మకమైనదన్నారు. ఇది హైదరాబాదు చట్టంలోని పరిమితే. మనం గడించిన అనుభవాన్నిబట్టి ఆ బిల్లులో కొన్నిమార్పులు చేయబడ్డాయి, కమతాల వర్గీకరణలో హైదరాబాద్ చట్టానికి దీనికిమధ్య తేడాలేదు. ఆఖరి రకం భూమి పరిమితి రెండిటిలోనూ 72 ఎకరాలే

కాశ్మీర్‌లో 22, కేరళలో 15 ఎకరాల పరిమితి మినహాయిస్తే మిగిలిన రాష్ట్రాలలోని పరిమితికంటె యిది తక్కువగా ఉందన్నారు. ఈ బిల్లు హైదరాబాద్ చట్టంకంటె విప్లవాత్మకమైనది. ఎందుకంటే అందులో ప్రయివేటు చెర్వులక్రింది భూమి మెట్ట భూమిగా భావించబడింది. ఇప్పుడీ బిల్లులో అది తరిభూమిగా పరిగణించబడుతున్నది. గేవాలయ భూముల్ని పరిమితి నుండి మినహాయించడానికి స్వస్తి చెప్పబడింది. తోటలు, చెరకు క్షేత్రాల భూముల మినహాయింపును సమర్థిస్తూ యీబిల్లు అవసరమైన మినహాయింపులనే నిర్దేశించినదన్నారు. తోటల్ని విభజించి భూములులేనివీదలకిస్తే వారు వాటిని సరిగా నిర్వహించలేరు. చక్కెర ఫ్యాక్టరీలకు క్రమబద్ధముగా చెరకు లభ్యమవడానికి చెరకు క్షేత్రాల మినహాయింపు అవసరమన్నారు. చక్కెర ఉత్పత్తిని పెంపొందించాలి గనుక యీఅంశము న్యాయమైనదే నన్నారు.

అదనపు భూములకు నిర్ణయించబడిన నష్టపరిహారము రేటు మరీ ఎక్కువగా గాని మరీ తక్కువగా గాని లేదన్నారు. భూమి స్వాధీనము చట్టములో మొత్తము ఆదాయానికి 16 రెట్లని నిర్దేశించబడగా యీ బిల్లులో 5 రెట్లనే పేర్కొనబడింది. ఏ కౌలుదారుకూడ భూమిని కొనలేడనే ప్రతిపక్షవాదముతో మంత్రి ఏకీభవించలేదు.

"ధర్మశాస్త్రము" ప్రకారము యిప్పటికే జరిగిన భూమి పంపకాల విషయమై ఏమీ చేయలేమన్నారు. కాని భవిష్యత్తులో మార్పుల్ని నిషేధించడము జరిగింది. ఇవిగాక చాల మంది కౌలుదార్లు యితరులు భూస్వాములనుండి భూములుకొన్నారు. ఈమార్పుల్ని రిజిష్టరు చేయించలేదు. వీటిని ధ్రువీకరించడానికి ఒక బిల్లు తేబడుతుంది.

చర్చ ముగింపు

అంతకుముందు జరిగిన చివరిరోజు చర్చలో శ్రీనందేమాతరం రామచంద్రరావు (స్వ) బిల్లును వ్యతిరేకిస్తూ పాలక కాంగ్రెసుపార్టీ వ్యవసాయ వ్యవస్థపై నాగపూర్ కాంగ్రెసు తీర్మానాన్నే నిజాయితీతో అమలు జరపడము లేదన్నారు. ఈబిల్లు ఎవరినీ సంతృప్తి పరచలేదు.

శ్రీ ప్రగడకోటయ్య (కాం) ప్రస్తుత బిల్లువలన భూములులేనివారికి పంచడానికి భూమి ఏమీ మిగలదన్నారు.

శ్రీ గోపిడి గంగారెడ్డి (కాం) కొన్ని రకాల భూమిని మినహాయించడం సక్రమంకాదన్నారు.

శ్రీ పేశేటి తమ్మిరాజు (ప్రజా) కేవలం భూమిపై పరిమితిని విధిస్తేనే ఉత్పత్తి పెరగదన్నారు. ఉత్పత్తినిఅధికం చేయడానికిగాను రైతులకు నీటి పారుదలప్రాజక్టులు, ఎరువులు, మంచి విత్తనాల సరఫరా అవసరం. తూర్పు గోదావరి జిల్లాలోని ఏలేరుప్రాజక్టును వెంటనే చేపట్టాలి. బిల్లులోని మినహాయింపుల్ని విమర్శిస్తూ యీ బిల్లువలన కోర్టు కేసులు పెరగగలవన్నారు.

శ్రీ బొజ్జా అప్పలస్వామి (కాం) యీబిల్లు కుప్పకూడగ అన్నారు. దీనివలన అనేకవేల రూపాయల ఖర్చు మినహా ఫలితం శూన్యం. ప్రభుత్వం బీదలకు బంజరు భూముల్ని పంచాలి. ఈబిల్లుద్వారా అదనపు భూమి తగినంత వచ్చేటట్లు చూస్తే బాగుండేది. కాని ప్లానింగ్ కమీషన్ ఆశయాను గుణంగా యీ భూసంస్కరణలుజరుగడం లేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి (కాం) ఉర్దూలో ప్రసంగిస్తూ ప్రస్తుత వ్యవసాయ వ్యవస్థను మార్చడంవలననే ఉత్పత్తిని పెంచవచ్చుగాని భూముల్ని పంచడం ద్వారా కాదన్నారు.

శ్రీ ఎన్. పెద్దన్న (కమ్యూ) యీ బిల్లు భూస్వాముల ప్రయోజనాల పరిరక్షణకు ఉద్దేశించబడిందన్నారు.

శ్రీ గుజ్జలఎల్లమందారెడ్డి (కమ్యూ) చర్చను ముగింపజేస్తూ వ్యవసాయోత్పత్తిని అధికం చేయడానికి తీవ్రమైన మార్పులవసరమన్నారు. అయితే ప్రస్తుత విధంగా యీబిల్లు సంపదలోని తారతమ్యాల్ని తొలగించి, ఉత్పత్తిని పెంచలేదు. వ్యవసాయ కూలీలు భూమి యజమానులయినప్పుడేఉత్పత్తి పెరుగ గలదు.

రెండో రీడింగ్‌ను చేపట్టనిర్ణయం

బిల్లునుమళ్ళీప్రజాభిప్రాయానికి పంపాలనే శ్రీపి. రాజగోపాలనాయుడు (స్వతంత్ర) ప్రతిపాదనను తిరస్కరించారు. (నాలుగవ పేజీ చూడుడు)

షిల్లాంగ్‌లో కర్ఫ్యూ

కత్తిపోట్ల సంఘటనలు: సహాయానికి సైన్యం గస్తీ

షిల్లాంగ్, జులై 6

షిల్లాంగ్‌లోను పరిసరాల్లోను రాత్రి 7 నుండి ఉదయం 5 వరకు కర్ఫ్యూ విధించబడింది.

దిగజారుతున్న శాంతి భద్రతల పరిస్థితిని ఎదుర్కొనేందుకు జిల్లా అధికారులు సైన్యం సహాయాన్ని పొందడానికి నిర్ణయించారు. గత ప్రపంచ యుద్ధం అనంతరం యీ గిరినగరంలో కర్ఫ్యూ విధించడం ఇదే ప్రథమం. సేనలు గస్తీతిరుగుతున్నాయి.

గతరాత్రి 7గురికి, యీవేళకూడా మరికొందరికి కత్తిపోట్లు తగిలిన పరిస్థితిపై యీ అత్యవసర చర్యలు గైకొనబడ్డాయి.

చేవెళ్ళలో శ్రీరంగారెడ్డి వజ్రోత్సవం

హైదరాబాద్, జులై 6

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి వజ్రోత్సవం చేవెళ్ళ గ్రామంలో రేపు (7 వ తేదీ) జరుగుతుంది. ఆయనను రూపాయి నాణాలతో తూచుతారు. ఆ ధనాన్ని చేవెళ్ళలో ఒక ప్రసూతి గృహ నిర్మాణానికి విరాళంగా ఇస్తారు.

చేవెళ్ళ శ్రీ రంగారెడ్డి స్వస్థలము ఉన్న తాలూకా.

వజ్రోత్సవ తులాభార సభకు హైదరాబాద్ జిల్లా పరిషదధ్యక్షుడు డా॥ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహిస్తారు. ఈ సభకై శ్రీ రంగారెడ్డి రేపు మధ్యాహ్నం చేవెళ్ళ వెళ్ళి తిరిగి రాత్రికి హైదరాబాద్ వస్తారు.

శ్రీ రంగారెడ్డికి హైదరాబాద్‌లోని అనేక తెలుగు సంస్థలతో సన్నిహిత సంబంధం ఉంది. త్వరలో హైదరాబాద్‌లోని తెలుగుసంస్థలవారు కూడా వజ్రోత్సవం జరుపనున్నారు.

రాష్ట్రంలో ఏర్పాట్లు: ముఖ్యమంత్రి వివరణ

నేడే జాతికి ప్రధాని బ్రాడ్‌కాస్టు విజ్ఞప్తి

సమ్మెనునిషేధిస్తూ ఆర్డినెన్సు సంసిద్ధం: ఏమైనా సరే సమ్మెచేయడానికే ఉద్యోగులపూనికకూడా

హైదరాబాద్, జులై 6

రాష్ట్రంలో ఉన్న లక్షమంది కేంద్ర సిబ్బంది ఒకవేళ జులై 11 అర్ధరాత్రినుండి సమ్మె చేసేట్లయితే అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను తంతి తపాలా, రైల్వే నిర్మాణాలనూ కాపాడడానికి రాష్ట్ర పోలీసు సిబ్బంది నియోగింపబడుతుందని, సమ్మెలో చేరనివారికి వారి కుటుంబాలకు కూడా రక్షణ కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని నేడు ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య తెలిపారు.

ఈవేళ రాష్ట్ర మంత్రి మండలి సమావేశమై సమ్మె జరిగేట్లయితే తీసుకోవలసిన జాగ్రత్తలను చర్చించింది.

అవసరమైతే అత్యవసరసర్వీసుల్ని నిర్వహించడానికై భారత సేవక సమాజ్ ద్వారా లభించే వలంటీర్లను ప్రభుత్వం నియోగిస్తుందనీ ఉద్యోగాలకు వ్యక్తుల్ని పంపడానికి సిద్ధంగా ఉండాలని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలకు ఆదేశాలివ్వబడ్డాయనీకూడా శ్రీ సంజీవయ్య తెలిపారు. హైదరాబాద్‌లో కూడా కేంద్రప్రభుత్వ ప్రతినిధులు, రాష్ట్ర ప్రతినిధులతో కూడిన ఒక కమిటీ ఏర్పాటైంది.

కేంద్ర సిబ్బంది సమ్మె ఎంతటి అనుచితమో ఎంతటి అనర్థదాయకమో ప్రజలకు వివరించే నిమిత్తం 19 వ తేదీన జంట నగరాల మేయర్లు ఒక బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు ఏ చర్య తీసుకోవలసినదీ కేంద్రంతో చర్చించే ఏర్పాట్లు జరిగాయని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

కేంద్ర సిబ్బందికి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి కావించిన విజ్ఞప్తి విఫలం కాదన్న ఆశాభావం కూడా ఆయన వెల్లడించారు.

ఆంధ్ర సెంట్రల్ భూమి తనఖా బ్యాంకుకు రిజర్వు బ్యాంకునుండి లభించే 50లక్షల ఋణానికి గ్యారంటీ నిలువడానికి కూడా మంత్రివర్గం నేడు నిర్ణయించిందనీ తృతీయ ప్రణాళిక చర్చించ బడిందనీ ముఖ్యమంత్రి వివరించారు.

సమ్మెను నిషేధిస్తూ ఆర్డినెన్స్ సిద్ధం

తంతి తపాలా, రైల్వేసర్వీసులను అత్యవసర సర్వీసులుగా పేర్కొంటూ యీ శాఖలలో సమ్మెనునిషేధించేందుకు కేంద్రప్రభుత్వం ఆర్డినెన్స్‌ను సిద్ధపరిచిందని 10 వ తేదీవరకు యీ ఆర్డినెన్స్ జారీకాదని తెలిసింది.

నేడు కేంద్ర హోంమంత్రి పండిత పంత్ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌ను కలిసి సమ్మె పరిస్థితుల్ని గంటకు పైగా చర్చించారు. కాశ్మీర్ నుండి తిరిగి వస్తున్న ప్రధాని నెహ్రూ రేపు రాత్రి 8-30 లకు యావద్దేశానికి ఒకవిజ్ఞప్తిని బ్రాడ్‌కాస్టు చేస్తారని తెలుస్తున్నది. కేంద్రమంత్రివర్గంకూడా రేపు సమ్మెను ఎదుర్కొనే ఏర్పాట్లను సమీక్షిస్తుంది. భారత సేవక సమాజ్ వంటి సంస్థలనుండి వలంటీర్లను తీసుకొనే విషయం, అవసరమైన ఉద్యోగుల్ని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీలనుండి తెప్పించేవిషయం ఆలోచించబడ్డాయి.

సమ్మెలో పాల్గొనేవారికి కొన్ని పెనాల్టీలు. సమ్మెకు ప్రోత్సహించిన వారికి ఇతోధిక శిక్షలు ప్రభుత్వం తయారు చేసిన ఆర్డినెన్స్‌లో పొందుపరచబడ్డాయి.

ఇప్పటికీకూడా సమ్మెను విరమింపజేసే ప్రయత్నంలో ఉన్న శ్రీఫిరోజ్ గాంధి (ఎం.పి.) నేడుకేంద్రమంత్రులు పంత్, నందా, జగ్జీవనరాంలను కలిశారు. డిమాండ్స్‌డే సందర్భంగా ఢిల్లీకి రానున్న యూనియన్ నాయకుల్ని కలుస్తారు.

తంతి తపాలా శాఖ ఏర్పాట్లు

తంతి తపాలా శాఖలో సిబ్బంది సమ్మెచేస్తామని బెదిరించినందున, తంతి తపాలా టెలిఫోను సర్వీసులను కొంత వరకు తగ్గించవలసివస్తుందని, తంతి తపాలాశాఖ నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడించింది. అయితే పనిలోకి వచ్చే సిబ్బందినిబట్టి ఈ సౌకర్యాలు వీలైనంతమేరకు అమలులో ఉన్నట్లు చూడడానికి డిపార్టుమెంటు ప్రయత్నించగలదు. సమ్మె దృష్ట్యా యీ ఏర్పాట్లు సాగుతాయి. పోస్టు కార్డులు, లెటర్లు, న్యూస్‌పేపర్ల రవాణా బట్వాడాలు కొనసాగుతాయి. జులై 7నుంచి వి. పి. పార్సెల్ బుకింగు ఆపివేయబడుతుంది. రిజిస్టర్డు ఉత్తరాలు, ఇన్‌స్యూర్ ఉత్తరాలు, మనిఆర్డర్లు, బుకింగు జులై 8నుంచి ఆపివేస్తారు. అసిస్టెంటుసర్జనువలెనే దాగాని అంతకు ఎక్కువ హోదాగాని ఉన్న వైద్యుడు సర్టిఫై చేసిన మందుల పార్సెళ్ళుఅఫీషియల్ రిజిస్టర్డువస్తువులు స్వీకరించబడతాయి. రిజిస్టర్డు, వి. పి., ఇన్స్యూర్డు ఉత్తరాలు. పార్సెళ్ళ బట్వాడా, మనిఆర్డర్ల చెల్లింపు, సేవింగ్సుబ్యాంకు, పోస్టలు సర్టిఫికెట్టు వగైరా ద్రవ్యసంబంధమైనఅన్ని ఇతర లావాదేవీలు జులై 11 నుంచి ఆపివేస్తారు. సమ్మె జరిగే రోజుల్లో వీధులలోని ఉత్తరాలపెట్టెలు మూసివేయబడతాయి స్థానికాధికారులు నిర్దేశించే నిర్ణీతమైన పోస్టు ఆఫీసులలో మాత్రమే ఉత్తరాలు, పోస్టు కార్డులు మొదలైనవి వేయవలసి ఉంటుంది. సమ్మెజరిగేరోజులలో తపాలాబిళ్ళలు, కార్డులు, కవరులు వగైరా నిర్ణీత తపాలాకార్యాలయాలలో కొద్దిసేపు నిర్దిష్టకాలంలో మాత్రమే అమ్మడం జరుగుతుంది. ముందుముందు అసౌకర్యం కలగకుండా ప్రజలు ఇప్పుడే కావలసిన తపాలా బిళ్ళలు, కార్డులు వగైరా కొనుక్కోడం మంచిది.

జులై 11నుంచి అంతర్జాతీయసాధారణపైవేటు టెలిగ్రాముల బుకింగు ఆపివేస్తారు. ఇతరపైవేటు, ప్రెస్సు, విదేశీయ టెలిగ్రాములను నిర్నిబంధంగా పుచ్చుకుంటూనేఉంటారు. టెలిఫోను సౌకర్యాల విషయంలో ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీలలో కొంతమంది చందాదారులకు తాత్కాలికంగా సర్వీసును తగ్గించడంగాని, విరమించడంగాని అవసరం కావచ్చును ఫోనోగ్రాం, ఇంట్రైరీ మొదలైన ప్రత్యేక సర్వీసులను, ఇతర చిల్లర చిల్లర సర్వీసులను ముందుగా తెలుసుకుండానే అధికారులు ఆపివేయవచ్చును. జులై 10, 11వ తేదీలమధ్య అర్ధరాత్రినుంచి సాధారణ ట్రంక్ టెలిఫోను కాల్సు బుకింగు ఆపివేయబడుతుంది.

సమ్మెవల్లలాభంఉండదు

ఫ్రాంక్ ఆంథోనీ ప్రకటన

నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేమెన్ సంస్థ అధ్యక్షుడు ఫ్రాంక్ ఆంథోనీ (ఎం. పి.) నేడొక ప్రకటన చేస్తూ రైల్వేవారు సమ్మెచేయడం అనుచితమనీ అన్యాయమనీ అన్నారు దేశం ఎంతో సంక్లిష్టదశలో ఉన్నప్పుడు ఇలా సమ్మెకు పూనుకోవడం పనికిరాదంటూ ఆయన యీసమ్మె అరాచక శక్తులకు ప్రోత్సాహం కలిపిస్తుందేగాని ఉద్యోగులకు వారి కుటుంబాలకు లాభం కల్పించదన్నారు. కేంద్ర ఉద్యోగులేకాక దేశంలో కష్టంగా బ్రతుకుతున్న ప్రజలెందరో ఉన్నారని గమనించాలన్నారు.

మున్షీ ప్రాతికూల్యం

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ కె. ఎం. మున్షీ కేంద్ర సిబ్బంది సమ్మెజరుగదనీజరుగుతే అదిజాతికే ఘాతుకంగా పరిణమిస్తుందనీ అన్నారు. ద్రవ్యోల్బణ స్థితి పెంచడంవల్ల, దుబారా ఖర్చు చేయడంవల్ల, ధరలస్థితిని గమనించక పోవడంవల్ల సమ్మె వాతావరణాన్ని ప్రభుత్వమే కల్పించిందని ఆయన ఆరోపించారు ప్రయివేటు రంగంలో అధికజీతాలకు ప్రభుత్వం ఆదేశాలిస్తున్నందుకాయన విమర్శించారు

రామానందతీర్థ ప్రకటన

స్వామి రామానందతీర్థ (ఎం.పి) ఒక విజ్ఞప్తిచేస్తూ కేంద్రసిబ్బంది సమ్మె ద్వారాకాక ఇతరవిధానాలద్వారా డిమాండ్లను సాధించుకోవడం మంచిదని కోరారు ప్రస్తుత సమ్మె తలంపు దురదృష్టకర విషయమనీ యిస్పట్ల ఉద్యోగుల రెండు డిమాండ్లు తీర్చడం అసాధ్యమనీ కేంద్రసిబ్బంది పునరాలోచించుకోకుండా సమ్మెకేదిగితే ప్రజలు స్వయంసేవకులుగా తయారు కావాలనీ ఆయన అన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. తీవ్ర ఖండన

కేంద్ర సిబ్బంది సమ్మె ఘోర కిరాతక కార్యమని ఐ. ఎన్. టి. యు. సి. యీరాత్రి విమర్శించింది. సమ్మెకు తీవ్ర ప్రాతికూల్యం వెల్లడిస్తూ ఐ. ఎన్. టి. యు. సి. అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ ఎన్. కె. భట్ పార్లమెంటు సభ్యులకు ఒక లేఖ వ్రాశారు. సరిహద్దు ప్రమాదాల దృష్ట్యా దేశంలో పారిశ్రామికశాంతి అవసరమనీ దాన్ని భగ్నపరిచే సమ్మె కిరాతక చర్యఅనీ ఆయన పేర్కొన్నారు. పేకమిటీ సిఫారసులు తప్పక ఆమోదింపబడి అమలు పరచబడాలని ఐ. ఎన్. టి. యు. సి. కోరుతూ రైల్వే బోర్డును అభినందించింది కేంద్ర సిబ్బంది తమ నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేయబడింది.

సమ్మె జరిగితీరుతుందట

శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి ప్రకటన

సమ్మె నిషేధించబడినప్పటికీ జరిగి తీరుతుందని కేంద్ర సిబ్బంది సంయుక్త కార్యాసంఘ కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి నేడు తెలిపారు. సికింద్రాబాద్ డివిజన్‌లోని రైల్వే ఉద్యోగులు అన్ని సెక్షన్‌లలో సమావేశాలు జరిపి సమ్మె చేయడానికే నిర్ణయించారనీ పోస్టల్ ఉద్యోగులుకూడా అదే నిర్ణయం తీసుకున్నారనీ ఆయన అన్నారు. పాత పేకమిటిసిఫార్సుల్నే మళ్ళీ ప్రకటించినంతమాత్రాన రైల్వేవాకు మోసపోనీ రైల్వేబోర్డు ప్రకటనను విమర్శిస్తూ ఆయన అన్నారు.

జులై 18 వ తేదీ అర్ధరాత్రి నుండి ఒక రోజు సానుభూతి సమ్మెను 80 లక్షల కార్మికులు జరుపనున్నట్లూ ఆయన ప్రకటించారు. నాగపూర్‌లో నిన్న నేడు సమావేశమయిన ఎ. ఐ. టి. యు. సి; హింద్ మజ్దూర్ సభ, యు. టి. యు. సి. లు 14 వ తేదీ సమ్మెకు పిలుపు నిచ్చాయని తనకు ట్రంక్‌ఫోన్ ద్వారా తెలుపబడినట్లు శ్రీ సత్యనారాయణ రెడ్డి చెప్పారు.

కేంద్ర కమ్యూనిస్టు కమిటీ, పి. ఎస్. పి కార్యదర్శి శ్రీ గోరేలు కేంద్ర సిబ్బందిపట్ల తమ సానుభూతిని ప్రకటిస్తూ సమ్మెకు తమ పార్టీల మద్దతు ఉండగలదని ప్రకటనలు చేశారు.

మళ్ళీ సంప్రదింపులు?

కేంద్ర సిబ్బంది సమ్మెకు నాయకత్వము పూనుతున్న శ్రీ ఆర్. ఎస్. జోషి బహుశా కేంద్రప్రభుత్వం మళ్ళీ సంప్రదింపులకు దిగవచ్చునని రేపు నెహ్రూ రాకతో యీ సంప్రదింపులు జరుగ వచ్చుననీ బొంబాయిలో ప్రకటించారు. బొంబాయిలో నేడు జరిగిన కేంద్రోద్యోగుల సభలో శ్రీనాథ్ పాయ్ (ఎం.పి) మాట్లాడుతూ ఉద్యోగులు ఏ మాత్రము రాజీపడరాదన్నారు. 40 శాతము వరకు ఉన్న కాంట్రాక్టులోద్యోగుల్ని యీ సమ్మెవల్ల తీసివేస్తే ఆ విషయము ఒక హైకోర్టు న్యాయమూర్తితో కూడిన ట్రిబ్యునల్ విచారించాలనీ సమ్మె దృష్ట్యా లోకసభ ప్రత్యేక సమావేశము జరపాలనీ ఆయన సూచించారు.

సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘాధ్యక్షుడు శ్రీఎస్. ఎం. కుల్కర్ణి సమ్మెలో చేరవద్దని ఉద్యోగుల్ని కోరుతూ ఒక ప్రకటన చేశారు.

ఢిల్లీలో 11వ తేదీ రాత్రి నుండి 10 వేలమంది ట్రేడ్ యూనియన్ కార్మికులు ఢిల్లీ స్టేషన్‌వద్ద సత్యాగ్రహము జరుపుతారట. దీనికి కేంద్ర సిబ్బంది చర్యాసంఘము ఢిల్లీ కార్యదర్శి నాయకత్వము వహిస్తారట.

"అష్టదిగ్గజములు" గ్రంథావిష్కరణోత్సవసభ

కేంద్రమంత్రి డా॥ బి. గోపాలరెడ్డి రావడం లేదని తెలిసినందున రద్దు పరచబడింది. నేడా సభ కృష్ణదేవరాయాంధ్రభాషానిలయములో జరుగవలసి ఉంది.

ట్రాన్స్‌ఫర్ రద్దుకు రు. 500 లంచం

జీవితభీమా కార్పొరేషన్ హైదరాబాద్ డివిజన్ అసిస్టెంటు మేనేజర్ అరెస్టు

హైదరాబాద్, జులై 6

జీవిత భీమా కార్పొరేషన్ హైదరాబాదు డివిజన్ కార్యాలయములో (బషీర్‌బాగ్) అభివృద్ధి విభాగపు అసిస్టెంట్ డివిజన్ మేనేజరు శ్రీ కె. ఎస్. రామయ్య ఒక కార్పొరేషన్ ఉద్యోగి నుండి రు. 500 లంచం గ్రహిస్తున్న సందర్భమున కేంద్ర స్పెషల్ పోలీసుశాఖ సూపరింటెండెంట్ చేపట్టుకొనబడ్డారు.

శ్రీ రామయ్య తన ఆఫీసు గదిలో ఖమ్మం ఫీల్డు ఆఫీసర్ శ్రీ కె. లక్ష్మణ్ అను ఉద్యోగినుండి లంచం పుచ్చుకుంటున్న పరిస్థితుల్లో కేంద్ర పోలీసు అధికారి శ్రీ వై. సత్యనారాయణ చౌదరి వెళ్లి పట్టుకొన్నారు. ఫీల్డాఫీసర్ శ్రీ కె. లక్ష్మణ్ నల్గొండకు బదిలీ చేయబడ్డారు. ఆ ఉత్తర్వును రద్దు చేయించుకోడానికి ప్రయత్నిస్తూ ఆయన శ్రీ రామయ్యను ఆశ్రయించగా శ్రీ రామయ్య రు. 500 లంచం కోరారట. ఆ విషయము పోలీసులకు తెలిసి శ్రీ లక్ష్మణ్‌కు తాను సంతకాలు చేసిన వందేసి రూపాయల నోట్లు కేంద్ర పోలీసు అధికారి శ్రీ చౌదరి ఇచ్చారు. మధ్యాహ్నం 2-30 కు శ్రీ లక్ష్మణ్ శ్రీ రామయ్యవద్దకు వెళ్ళి ఆనోట్లు అందిస్తుండగా శ్రీ చౌదరి ప్రవేశించి శ్రీ రామయ్యను అరెస్టు చేశారు. పంచనామా తరువాత ఆ కరెన్సీ నోట్లను శ్రీ చౌదరి వశపరుచుకున్నారు.

ఈలంచ గొంతిని పట్టుకోడానికి తంతి తపాలాశాఖ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీ రెగో, కేంద్ర ఎక్సయిజ్ సూపరింటెండెంటు శ్రీ బుచ్చయ్యల సమక్షములోనే పన్నాగం పన్నబడి వెంటనే జీవితభీమా కార్పొరేషన్ హైదరాబాదు డివిజనల్ మేనేజరు శ్రీ కె. ఆర్. కె. భట్‌కు తెలుపబడింది.

శ్రీ రామయ్య ఇల్లుకూడా సోదా జరిగి కొన్ని విలువైన వస్తువులు వశపరుచుకొనబడ్డాయి.

శ్రీ రామయ్య (50) బెంగుళూరువాసి, యీ భీమా వ్యాపార రంగములో 20 సంవత్సరాలుగా ఉంటూ యిప్పుడు నెలకు 2వేల జీతం పొందుతున్నారు కూడా.

ఇనుము బ్లాక్‌మార్కెట్ వ్యాపారం

సికింద్రాబాద్‌లో ఇద్దరు వర్తకుల అరెస్టు

ఇనుము, ఉక్కు వస్తువులను బ్లాక్ మార్కెటులో అమ్ముతున్న నేరంపై రాష్ట్ర సి. ఐ. డి. క్రయింశాఖ పోలీసులు సికింద్రాబాద్‌లోని ఇనుము వ్యాపారస్తులు శ్రీ జి. బాలకృష్ణ రావు, శ్రీ ఆర్. శివరాజ్‌లను నేడు అరెస్టుచేశారు తరువాత వారిని బెయిలుపై విడుదల చేశారు.

వీరిరువురు, హోకా ఉద్యోగులు కొందరు ఇనుము ఉక్కు సామగ్రిని భారీ ఎత్తున సంపాదించి అధిక ధరలకు బ్లాక్ మార్కెటులో అమ్మారట. దానిపై దర్యాప్తు జరిగి నేడు వీరిరువురు అరెస్టు చేయబడ్డారు.

గండిపేట చెరువులో బాలుని మృతి

నిన్న ఉస్మాన్‌సాగర్ (గండిపేట చెరువు)లో ప్రమాదవశాత్తు సురేష్ కుమార్ అను బాలుడు పడి చనిపోయాడు. అతడు చుట్టాలతో పిక్నిక్ వెళ్లాడు. వంట వండుతుండగా అతడు నీరు తేబోయి చెరువులో కాలుజారి పడి మరణించాడు. ఈ బాలుడు సోమాజీ గూడాలోని శ్రీ లాలా దేవీదయాల్ చిన్నకొడుకు.

పిట్టగోడకూలి 4 గురికి గాయాలు

నిన్న పురానా హవేలీలోని ఒక ఇంటి మేడ పిట్టగోడకూలి ఇద్దరు పిల్లలు, ఇద్దరు ఆడువారు గాయపడ్డారు. మొహర్రం ఊరేగింపు చూడడానికి వీరు ఆ పిట్టగోడ ఎక్కి నిలబడ్డారు. అది విరిగి పడిపోవడంతో వీరు గాయపడ్డారు.

విద్యాశాఖలో లలిత కళలను ఉపశాఖ

ఏర్పాటు చేయనున్నట్లు

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు

విజయవాడ, జూలై 6

"లలిత కళలకు ఒక ప్రత్యేకశాఖను ఏర్పాటుచేయుటకుక

14 జులైన ప్రపంచానికి ప్రమాదంలేదు

భారతీయ జ్యోతిశ్శాస్త్రజ్ఞుని ప్రకటన

ఉజ్జయిన్, జులై 6

కొందరు ఇటాలియన్ జ్యోతిష్య శాస్త్రవేత్తలు ఊహించినట్టు ఈనెల 14 వ తేదీన ప్రపంచానికి ఎట్టి ఘోర ప్రమాదం సంభవించబోదని ప్రఖ్యాత భారతీయ జ్యోతిష్యశాస్త్రాచార్యుడు పద్మభూషణ్ పండిత్ సూర్యనారాయణ వ్యాస్ తెలిపారు.

రోదసిలోని గ్రహగతులు ఆనాడు ఎట్టి ప్రమాదం జరుగుతుందని సూచించడంలేదని వీరన్నారు.

కటక్ సమీపంలో 7గురు స్త్రీల మృతి

కటక్, జులై 6

కాన్ జతినదిలో కలిపి కట్టబడిన రెండుబోటులు మునిగిపోగా ఏడుగురు స్త్రీలు చనిపోయారు.

ఒక పదేండ్లబాలికతో సహా మరో ఆరుగురు కనిపించడం లేదు. ఆ బోట్లలో 28మంది ఉన్నారు. పెద్దగాలిపాటుకు బోట్లు తిరుగబడినవి. బోటువారిని అరెస్టు చేశారు.

సిర్‌పూర్‌లో జరిగిన పోలీసు కాల్పులు

న్యాయ విచారణ జరిపించాలని అభ్యర్థన

మంచిర్యాల, జులై 6

ఈమధ్య మంచిర్యాల సిమెంట్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ మరియు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి వర్కర్లసంఘం సమష్టిగా సమావేశమైనప్పుడు గత నెల 26 వ తేదీన సిర్‌పూర్ లో జరిగిన పోలీసు కాల్పుల గూర్చి న్యాయ విచారణ చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక తీర్మానం చేయబడినది. ప్రజా సంక్షేమము దృష్ట్యా సిర్‌పూర్ కాగజ్ నగర్ లోని పరిశ్రమల ప్రభుత్వం తీసుకొని నిర్వహించాలని కోరబడినది.

పసిఫిక్ మహాసముద్రంలో రష్యన్ రాకెట్ ప్రయోగాలు

మాస్కో, జులై 6

పసిఫిక్ మహాసముద్రంలో సోవియట్ యూనియన్ సూపర్ రాకెట్ ప్రయోగపరీక్షల ప్రారంభించినది. ఈ రాకెట్ ప్రయోగపరీక్షలు ఈనెలాఖరువరకు కొనసాగుతాయి. నిన్న ప్రయోగింపబడిన బహుళ అంచెల రాకెట్ 13 వేల కిలోమీటర్లు అనగా 8125 మైళ్ళు వెళ్లి నిర్ణీత స్థానంవద్దనే పడినది.

ముగ్గురిని చంపినందుకు మరణదండన

హైదరాబాద్, జులై 6

ధర్మలింగంఅను నతను ముగ్గురిని హత్యచేసినందుకు తూర్పుగోదావరి సెషన్స్‌జడ్జి విధించిన మరణదండనను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ జానిరెడ్డి, మునిసన్నయ్యగారలు ధృవపరిచారు.

ధర్మలింగం జన్మశిక్ష అనుభవిస్తున్న ఖైదీ ఈతను మరో ముగ్గురు నేరస్తులు ఎల్లుమలైరెడ్డి కన్నపురెడ్డి,మునిస్వామి రాజమండ్రి సెంట్రల్ జైలుతో శిక్ష అనుభవిస్తుండగా ఈముగ్గురితోఈతనికి వివాదం ఏర్పడినది ధర్మలింగం భార్యను మిగతా ముగ్గురు నేరస్తులలో ఒకడుతానుజైలునుండివిడుదలఅయిన తర్వాత లేవనెత్తుకవెళ్ళుతానన్నాడు. దీనిపై అతను పగబూని ఏదోవిధంగా ఒక కత్తిని సంపాదించి గత డిసెంబర్ 16 వతేదీ రాత్రి ఆముప్పురు పరుండే గదిలో ప్రవేశించి వారిని పొడిచాడు. అందులో ఎల్లుమలై వెంటనే చనిపోగా మిగతా ఇద్దరు తర్వాత అసువులు బాశారు.

భార్యను హత్యచేసినందుకు జన్మఖైదు

హైదరాబాద్, జులై 6

గత మార్చి 14 వ తేదీన 16 సంవత్సరాల వయస్సుగల తన భార్యను హత్యచేసిన [illegible] యూసుఫ్ వయస్సు 24 సంవత్సరాలవాడిగా రింపబడి హైదరాబాద్ [illegible] సెషన్స్ జడ్జి భాస్కరరావు జన్మఖైదు విధించబడినాడు.

ఒక ఇంట పనిమనిషిగా పనిచేస్తున్న తన భార్యతో మహ్మద్ యూసుఫ్ పోట్లాడుతున్నాడు. ఆమె పనిచేస్తున్న ఇంటికి తనను వెళ్లి [illegible] గాయపరచాడు.

కార్వరి సం॥ ఆషాఢ శు॥ త్రయోదశి ఉ 8-54 చతుర్దశి తె 5-8 జ్యేష్ఠ 12-32 రా వ 7-31 మొ: 8-55 వరకు (శాలివాహన శకము: 16-4-1882) 1960 జూలై 7 గురువారము

> "లోకములు లోక ధర్మంబులును నృపాల రాజమూలముల్ రాజ విరహితమైన పుడమి జనులకు నింకిన మడువులోని జలచరంబులు పడుపాటు సంభవిల్లు."
>
> -భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 జూలై 7

గురువారము

అస్సాంలో విచారకర సంఘటనలు

పత్రికలలో ప్రచురితమగుచున్న వార్తలప్రకారము అస్సాంలో యీ వారము విచారకరమైన సంఘటనలు జరిగినవి. దుకాణాలను లూటీచేసి, మనుష్యులమీద దాడిచేసిన సంఘటనలుఅత్యంతశోచనీయములైనవి. గౌహతి నగరములో పరిస్థితులు మరింత తీవ్రరూపము దాల్చినవి. కర్ఫ్యూ ఉత్తరువు అమలుచేయవలసిన పరిస్థితిగూడ యేర్పడినది. అస్సాం రాష్ట్రమునకు చెందనివారిమీద, అస్సాం భాష మాతృభాష కాని వారిమీద, అత్యాచారాలు జరిగినవి; ఒక హత్యగూడ జరిగినట్లు వార్తలు తెలుపుచున్నవి. ఈ సంఘటనలకు కారణము భాషాదురభిమానమే గుట అత్యంత సంతాపకరమైన సంగతి.

అస్సాం రాష్ట్రములో అధికార భాషగా అస్సాం భాషనే చేయవలెనను ఉద్యమము యీ సంఘటనలకు కారణభూతమైనది. మాతృభాషలో పరిపాలన కావలెనని కోరుటలో దోషమేమియును లేదు. కాని యీ సందర్భమున వాస్తవిక పరిస్థితులను దృష్టిలో నుంచుకొనవలసియుండును; ఇతర భాషలు మాట్లాడువారి కష్ట సుఖాలను గుర్తించవలసి యుండును. తమ అభిప్రాయాలనే యితరుల మీద రుద్దవలెనని కాంక్షించుట సరియైన పద్ధతి కాజాలదు. ఇందుకొరకు హింసాత్మక విధానాలను అవలంబించుట యెంత మాత్రము సమర్థనీయము గాకపోవుటయేగాక దేశమునకు అరిష్ట దాయకము గూడ.

అస్సాం రాష్ట్రపు జనసంఖ్య మొత్తము తొంబది లక్షలవరకు కలదు. ఇందులో పదునైదు లక్షలమంది ప్రజలు బెంగాలీ మాతృభాషగా కలిగినవారు. అందుచేత సుమారు డెబ్బది లక్షలకుపైగా అస్సామీభాషను యీ రాష్ట్రములో మాట్లాడుచుందురు. అస్సాం రాష్ట్రపు అభివృద్ధికి బెంగాలీలు చేసిన కృషి ప్రశంసనీయమైనది. ఈ పదునైదు లక్షలమంది బెంగాలీలు చిరకాలమునుండి అస్సాం రాష్ట్రములో నివసించుచు, [illegible] జిల్లాలలో రగినంత సంఖ్యలోనుండి రాష్ట్రాభివృద్ధి కొరకు కృషి గావించి యున్నారు.అందుచేత మొత్తము రాష్ట్రములోని జనసంఖ్య యందు ఆరవవంతు జనసంఖ్య కలిగియున్న అల్పసంఖ్యాకుల హక్కులను, సమస్యలను అస్సామీయులు గమనించవలసి యుండును. ఈ అల్పసంఖ్యాకుల మీద దౌర్జన్యయుతమైన అత్యాచారాలు గావించుట యెంతమాత్రము సమర్థనీయముకాజాలదు.

అస్సామీభాషను అధికారభాషగా చేయవలెనని అస్సామీ ప్రదేశ్ కాంగ్రెస్ కూడ తీర్మానించినది. ఈ తీర్మానములో అస్సామీభాషను జిల్లాస్థాయిలో మొట్ట మొదలు ప్రవేశపెట్టవలెననియు కాచార్, ఖాసీ మొదలైన ప్రాంతాలలో మాత్రము తొందరపడి అస్సామీ భాషను ప్రవేశపెట్టగూడదనియు, యీ ప్రాంతాల ప్రజలు ఆమోదించినప్పుడే అస్సామీభాషను ప్రవేశపెట్టవలసియుండు ననియు స్పష్టీకరించబడినది. ఈ పరిస్థితులలో అస్సామీభాషను తెలియని ప్రజలు అధిక సంఖ్యాకులుగా నున్న ప్రాంతములో తత్క్షణమే అస్సామీ భాషను అధికార భాష గావించవలెనని హింసాత్మక ఉద్యమాలను నడపుట సమంజసము కాజాలదు. క్రమక్రమముగా, అందరితో డ్వాటుతో, అస్సామీ భాషను ప్రవేశపెట్టవలసి యుండును.

అస్సాం దేశరక్షణ దృష్ట్యా కీలకస్థానములోనున్న ప్రాంతము. ఈరాష్ట్రము అనేక సమస్యలను యెదుర్కొనుచున్నది. సరిహద్దు దురాక్రమణలకు సంబంధించిన సమస్యలతో పాటు నాగుల సమస్య మిక్కిలి ప్రధానమైనది. నాగులు కూడ తత్క్షణమే అస్సామీ భాషను ప్రవేశపెట్టుటకు హర్షించకపోవుటయే కాక వ్యతిరేకించగల ప్రమాదము ఉన్నది. ఈ విధముగా యీ సమస్యల నన్నింటిని గుర్తించి ముందుకుపోవలసి యుండును. ఇతర భాషలు మాట్లాడు ప్రజలపట్ల సానుభూతితో వ్యవహరించి, వారి కష్ట సుఖాలను గమనించి అల్ప సంఖ్యాకుల హక్కులను కాపాడవలసి యుండును. ప్రజాస్వామికముయొక్క ప్రత్యేకతలలో అల్ప సంఖ్యాకుల హక్కుల రక్షణ ప్రధానమైనది. కావున అస్సామీయులు యీ విషయమై తొందరపడక, భారతదేశము యొక్క ఐక్యతకు, భద్రతకు అనుగుణముగా వాస్తవిక దృక్పథముతో వ్యవహరించ గలరని ఆశించుచున్నాము.

ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ సంఘం

శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అధ్యక్షుడుగా కొత్త కార్యవర్గం

హైదరాబాద్, జులై 6

ఆంధ్రప్రదేశ్ లాన్ టెన్నిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జూలై 3వ తేదీ సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్‌లోని ఆసిఫ్ టెన్నిస్ క్లబ్ వద్ద జరిగినప్పుడు యీ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది:

అధ్యక్షుడు: ఆర్థిక మంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ హరప్రసాద్, శ్రీ ఎం. ఆర్. అప్పారావు (ఎం-ఎల్-ఏ), కార్యదర్శి శ్రీ నరసింహారావు, సంయుక్త కార్యదర్శి శ్రీ అక్బర్ అలీ (విజయవాడ), కోశాధికారి: శ్రీ జి. వి. చౌదరి, (శాసనసభా కార్యదర్శి) సభ్యులు: తెలంగాణ: 1.ఆసిఫ్ టెన్నిస్ క్లబ్, 2. పోలీసుక్లబ్, 3. ఉస్మానియా విశ్వవిద్యాలయం, 4 సికింద్రాబాద్ క్లబ్, 5. మిగ్రాక్లబ్ (సికింద్రాబాద్) ప్రతినిధులు: ఆంధ్ర 6. మచిలీపట్నం క్లబ్, 7. ఆంధ్ర జింకానాక్లబ్ (విజయవాడ), 8. ఎల్. వి. ఆర్. అండ్ సన్స్‌క్లబ్ (నరసరావుపేట), 9. సిటీక్లబ్ (విజయనగరం), 10. ఏలూరుక్లబ్ ప్రతినిధులు.

తృతీయప్రణాళిక ముసాయిదా:

గత పదేళ్ల పెట్టుబడి మొత్తం యీ ఐదేళ్లకే అవసరం

10200 కోట్ల ధనంకావాలి; అందుకని 1650 కోట్ల అదనపు పన్నులు, 4200 కోట్లు ప్రయివేటుపెట్టుబడి; 1600 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్య ఆవశ్యకత

న్యూఢిల్లీ, జులై 6

దేశపు ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికిగాను రు. 10,200 కోట్ల మొత్తం పెట్టుబడి-ఇందులో పబ్లిక్ రంగంలో రు. 6,200 కోట్లున్నూ, ప్రైవేటు రంగంలో రు. 4,000 కోట్లున్నూ, పబ్లిక్‌రంగములో మొత్తం ప్రణాళికా వ్యయం రు. 7,350, జాతీయ ఆదాయం సాలీనా 5 శాతం వరకూ పెంచడం, సూరు నుంచి సూటఐదు మిలియను టన్నులవరకు ఆహారధాన్యాల ఉత్పత్తి, 10 మిలియను టన్నుల ఉక్కు కడ్డీలు ఉత్పత్తిచెయ్యాలన్న లక్ష్యం, దేశములో విద్యుచ్ఛక్తి ఉత్పాదనాబలం 5.8 మిలియను కిలోవాట్లనుంచి 11.8 మిలియన్ల కిలోవాట్ల వరకూ పెరుగుదల, 18.5 మిలియను ప్రజలకు అదనముగా ఉపాధి కల్పన.

దేశంలోవున్న గ్రామాల అన్నిటికీ వ్యాపించేటట్లుగా సంక్షేమకార్యకలాపాలు,సహకారోద్యమమూ, విస్తరణ, 6-11 సంవత్సరాలమధ్య వయస్సుగల బాలలందరికీ నిర్బంధంగా ఉచితవిద్య, భాగీరథానికి మంచినీటి సప్లయితో సహా అన్ని గ్రామాలకిన్నీ కనీస సౌకర్యాలు ఏర్పరచడం, ప్రతి గ్రామాన్ని జానికి సమీపంలోవున్న మెయిన్ రోడ్డుకుగాని, రైల్వే స్టేషనుకుగాని కల్పేటట్లుగా రోడ్లు వేయడం. ప్రతి పల్లెటూరుకి ఒక పాఠశాలా భవనం (యీభవనమేఅక్కడి సంక్షేమకార్యకలాపాలకున్నూ,గ్రంథాలయానికిన్నీ కేంద్రంగా ఉండవచ్చు) యీవేళ పత్రికలకు ప్రణాళికా సంఘంవారు విడుదలచేసిన తృతీయ ప్రణాళిక ముసాయిదాలో వెల్లడవుతున్న ప్రధానాంశాలుగా పేర్కొనబడ్డాయి.

ఈముసాయిదా ప్రకటించడంలో రెండు లక్ష్యాలున్నాయని వివరించారు. పార్లమెంటు శాసన సభలూ, ప్రజానీకంలో అన్నివర్గాలవారునూ వివిధ రంగాలలో ప్రణాళికద్వారా సాధించదలచిన అభ్యుదయాలు, లక్ష్యాలు,ముందు వెనుకల అవసరాలు యీముసాయిదా ద్వారాతుల్నంతా తెలుసుకోగలగడానికిన్నీ, రాబోయే సంవత్సరాలలో ప్రణాళికా విజయానికి జాతీయకృషి ఎట్లా వుండాలో ఎంతగా వుండాలో ప్రజాబాహుళ్యానికి తెలియజెప్పడం ఒక లక్ష్యం. ఇంకేగాక, వచ్చేసంవత్సరము ఆరంభంలో పార్లమెంటుకు సమర్పించబోయే మూడో ప్రణాళిక యొక్క అంతిమ స్వరూప పత్రం విషయంలో కేంద్ర ప్రభుత్వపు వివిధ మంత్రిత్వశాఖలేమి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలేమి తమతమ అవసరాలకు తగురీతిగా వివరాలుతయారు చేఇంచేందుకు కూడా యీముసాయిదా ఉపకరించాలని ప్రణాళికా సంఘం లక్ష్యం.

ఈ ముసాయిదాలో సూచించిన అంచనాలన్నీ తాత్కాలికం. వ్యాఖ్యలూ, చర్చలూ రీత్యా వీటిని మళ్లీ పునరాలోచించడం జరుగుతుంది.

తృతీయ ప్రణాళికయొక్కప్రధాన లక్ష్యాలలోఒకటి స్వయం సమృద్ధి సాధించడంలో స్పష్టంగా ముందంజ వేయడం. స్వయం సమృద్ధిఅంటే దేశములో పొదుపు, నిలవలూ, పెట్టుబడులూ క్రమంగా నిరంతరంగాఅదాయాన్ని పెంచగల రీతిగాతృప్తికరంగా పెచ్చడం. ఈసమస్యలో ఒక ప్రధానాంశం అనుకున్న పెట్టుబడిస్థాయిని అందుకోకలిగినట్టుగా దేశములోనే ఉత్పత్తిచేసే శక్తిని పెంపొందించడం. వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో రెంటిలోనూ ఒక ప్రమాణంలో అభివృద్ధి సాధించడం రీత్యానే స్వయం సమృద్ధి సాధ్యపడుతుంది పరిశ్రమలు పెంపొందనిదే ఆదాయం, ఉపాధికల్పనావకాశాలు తృప్తికరంగావృద్ధికావు. కాగా, వ్యవసాయోత్పత్తి పెంపొందనిదే పారిశ్రామిక విప్లవం అన్నది సాధ్యపడదు అందుకనే పెట్టుబడుల విషయంలో ఇప్పటికి వేయబడినవుసాదులు దిట్ట పరచడానికిన్నీ ఆహారపదార్థాలూ, ముడిపదార్థాలూ ఇతోధికంగా ఉత్పత్తిచేయడానికిన్నీ తృతీయ ప్రణాళిక ఇంకా ఇంకా ఎక్కువ కృషి కావాలని లక్షిస్తోంది.

దేశంలో అందరు పౌరులున్నూ తమ శక్తి ప్రపత్తులు పూర్తిగా అభివృద్ధిపరుచుకోడానికి పరిపూర్ణమైన అవకాశాలు కల్పించే"సోషలిస్టువంధా సమాజం"ఆరీతిగా ఏర్పరచడంకూడా ఇందులో లక్ష్యం. ఆదాయం,సంపదల విషయంలో హెచ్చుతగ్గులు తగ్గి చదమన్నది యీప్రణాళికలో అంతర్భాగంగా అనేక విధములైన చర్యలు తీసుకోవడం ద్వారానున్నూ సంస్థల స్వరూపాల్లో మార్పులు చేయడము ద్వారానున్నూ సాధించబడవచ్చు.

తాజా అంచనాలప్రకారం 1960 కి దేశ జనాభా, రెండో ప్రణాళిక నివేదికలో అనుకున్న రీతిగా 43 కోట్ల 40 లక్షలు కాక 48 కోట్లుఅవుతుంది. ఆదాయం అల్పంగావుండి వాడకం వస్తువుల వినియోగమున్నూ అల్పంగా వుండే ఆర్థిక వ్యవస్థలో జనాభాపెరగడమూ అంటే ఆర్థికాభివృద్ధికుంటుపడడమన్నమాట. కాబట్టి, జనాభా యొక్క పెరుగుదలయొక్క స్థాయిని ఒక క్రమంలో ఉంచడం అవసరం.

వ్యవసాయానికి ప్రాధాన్యం

ఆహార ధాన్యాల విషయంలో స్వయం సమృద్ధి సాధించడం, పరిశ్రమల ఎగుమతుల అవసరాలు తీర్చడం అన్నది తృతీయ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలలో ఒకటి. గ్రామీణ జనాభా పెరుగుతున్న కొద్దిన్నీ, ఇతర రంగాలలోని ఆదాయాలతో సమానముగా పల్లె ప్రజయొక్క రాబడి, జీవన ప్రమాణం తగురీతిగా పెచ్చడానికి ఉపయోగించే పద్ధతిలో వ్యవసాయోత్పత్తిని సాధ్యమైనంత ఉన్నత స్థాయికి పెంచితీరాలి.

పబ్లిక్ రంగంలో వ్యవసాయ, సమాజ అభివృద్ధి కార్యకలాపాలకూ. 1,025 కోట్లు, పెద్దరకపు మధ్యరకపు సేద్యపు నీటి ప్రాజెక్టులకు రు. 650 కోట్లు యీ ప్రణాళిక నిర్దేశిస్తోంది. పబ్లిక్ రంగం చేస్తున్న సహాయం మినహాయించి ప్రైవేటు రంగంలో పెట్టుబడి రు. 600 కోట్లు ఉండగలదని అంచనా.

ఆయా మండలాలలో వ్యవసాయ ప్రణాళికల రీత్యా వ్యవసాయోత్పత్తి లక్ష్యాలు గురించి తుది నిర్ణయం చేస్తారు. ఆ దృష్ట్యా వ్యవసాయోత్పత్తి 30 నుంచి 33 శాతం వరకూ పెరుగుతుంది. కొన్ని ప్రధానమైన వ్యవసాయోత్పత్తుల లక్ష్యాలు యీ క్రింది విధంగా నిర్ణయించారు:-

వ్యవసాయ వస్తువు (మిలియన్ల టన్నులు, బేళ్ళలో)	సాలుసరి ఉత్పత్తి 1960-61 అంచనా	1965-66 లక్ష్యం
ఆహార ధాన్యాలు	75	100-105
నూనె గింజలు	7 2	9.2-9 5
చెరుకు బెల్లంరీత్యా	7.2	9.0-9.2
పత్తి	5 4	7.2
జనుము	5.5	6.5

ఇవికాక, పండ్లు, కూరలు, పాలు' చేపలు, మాంసము, గ్రుడ్లు మొదలైన ఆహార వస్తువులు కొబ్బరి, పోకలు. జీడిగింజలు, పొగాకు, ఏలకులు, మిరియాలు, లక్క, కలపవంటి వస్తువులు ఎక్కువగా ఉత్పత్తి చేయడానికి కూడా చర్యలు తీసుకుంటారు. మనిషికి రోజుకి సుమారు 15 ఔన్సుల కాయ ధాన్యాలు, 8 ఔన్సుల పప్పు ధాన్యాలు వుంచడానికి వీలుగా ఆహార ధాన్యాల లక్ష్యం నిర్ణయించారు. సాలుకి ఒక్కొక్కరికి 17.5 గజాల నూలువస్త్రం లభించి, ఎగుమతులకి కొంతవీలుగా ఉండేటట్లు ముడి ప్రత్తి ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణయించారు. రెండో ప్రణాళిక అంతానికి దేశంలో సేద్యపు నీరు అందిన భూభాగంయొక్క వైశాల్యం 70 మిలియన్ల ఎకరాలు అనుకున్నారు. మూడో ప్రణాళిక ఆఖరయ్యే సరికి యీ సంఖ్య 90 మిలియన్ ఎకరాలు అవుతుందని అంచనా. సుమారు 40 మిలియన్ల ఎకరాలు మెరక వ్యవసాయం పద్ధతులద్వారా నీరు అందుకుంటాయి. భూసార రక్షణ పథకాలు 18 మిలియన్ ఎకరాల భూమికి వర్తింపజేస్తారు.

నత్రజని ఎరువుల వాడకాన్ని కూడా 1960-61లో 3,60,000 టన్నులనుంచి 1965-66లో 10 లక్షల టన్నులకు పెంపొందించాలి. తెగుళ్ల జారినుండి పంటలను రక్షించే కార్యక్రమం 7 కోట్ల 50 లక్షల ఎకరాలకు విస్తరింపజేస్తారు. 1963 అక్టోబరు నాటికి సమాజాభివృద్ధి కార్యక్రమం గ్రామ సీమలంతటా వ్యాపిస్తుంది. సహకారాభివృద్ధి కార్యక్రమం తీవ్రతరం చేస్తారు. వ్యవసాయోత్పత్తిని పెంపొందించడానికి సహకార సంస్థల ద్వారా సమకూరే పెట్టుబడి దోహదం చేస్తుంది.

భారీ పరిశ్రమలు

ఒక నిర్దిష్టదశ దాటిన తరువాత, పారిశ్రామిక పురోభివృద్ధిపైనే వ్యవసాయాభివృద్ధి, మందిబలాన్ని వినియోగించుకోవడం ఆధారపడి వుంటాయి. భారీ పరిశ్రమలకూ, ఖనిజ పరిశ్రమాభివృద్ధికి పబ్లిక్ రంగంలో పెట్టుబడి రూ. 1500 కోట్లు. ప్రయివేటు రంగంలో పెట్టుబడి-(పబ్లిక్ రంగంనుంచి అందే సహాయం గాక)-రూ. 1000 కోట్లు.

ఒక కోటి రెండు లక్షల టన్నుల ఉక్కు కడ్డీలనూ, 15 లక్షల టన్నుల దుక్కయినుమును అమ్మకం నిమిత్తం విడుదల చేసేందుకు వీలుగా ఇనుము, ఉక్కు రంగాలు ఉత్పత్తి శక్తికి లక్ష్యం నిర్ణయించబడింది. ఈ అదనపు ఉత్పత్తిశక్తి, ఉత్పత్తి-వీటికి నిర్ణయించిన లక్ష్యాలను పబ్లిక్ రంగంలో యించుమించు పూర్తిగా సాధించబడగలవని అనుకుంటున్నారు. మొత్తం మీద 55 లక్షల టన్నుల ఉక్కు కడ్డీలు ఉత్పత్తి అయ్యేటట్లు, థిలాయ్, రూర్కెలా, దుర్గాపూర్ ఉక్కుయంత్రాగారాలను విస్తృతం చేయాలని తలపెట్టబడింది. పబ్లిక్ రంగంలో బొకారో వద్ద నాలుగవ ఉక్కుయంత్రాగారం స్థాపించాలని కూడా ప్రణాళికలో పేర్కొనబడింది.

యంత్రనిర్మాణం, యింజనీరింగు పరిశ్రమల అభివృద్ధికి తృతీయ ప్రణాళికలో యీ ప్రతిపాదనలున్నాయి. భారీ యంత్రనిర్మాణ కర్మాగారం, పోత కర్మాగారం, బొగ్గుగని త్రవ్వకం యంత్ర నిర్మాణ కర్మాగారం స్థాపన, బెంగుళూరులోని యంత్ర పనిముట్ల ఉత్పత్తి సంస్థలో ఉత్పత్తిని రెట్టింపునకు పెంపొందించడం, భోపాలులోని భారీ విద్యుత్సామగ్రి ఉత్పత్తి సంస్థను విస్తృత పరచడం, మరో రెండు భారీ విద్యుత్సామగ్రి ఉత్పత్తి సంస్థలను స్థాపించడం, అధిక ప్రీపరు బాయిలర్లనూ, సున్నిత పరికరాలనూ ఉత్పత్తి చేసేందుకు ఒక పథకం నిర్వహణ, ప్రైవేటు రంగంలో యంత్ర నిర్మాణ కార్యక్రమాలు పబ్లిక్ రంగంలో సాగుతున్న యీకృషికి చెప్పుకోదగినంతగా తోడ్పడుతాయి. జవుళి, చక్కెర, సిమెంటు పరిశ్రమలూ, కాగితం పరిశ్రమలో వాడే యంత్రాల నిర్మాణం- వీటిలో యించుమించు స్వయం సమృద్ధి సాధించబడగలదని అంచనా.

నత్రజని ఎరువుల ఉత్పత్తి ద్వితీయ ప్రణాళిక ఆఖరున 210 వేల టన్నుల నుంచి తృతీయ ప్రణాళిక ఆఖరున 10 లక్షల టన్నులకూ, భాస్వరం ఎరువుల ఉత్పత్తి 70 వేల టన్నుల నుంచి నాలుగైదు లక్షల టన్నుల వరకూ పెంపొందించబడుతుంది.

తృతీయ ప్రణాళిక ఆఖరు ఆయ్యే నాటికి బొగ్గు ఉత్పత్తి 9 కోట్ల 70 లక్షల టన్నులకు పెంపొందించబడుతుంది.

ప్రస్తుత లెక్కలను బట్టి, సౌత్ కటియా ప్రాంతంలో సాలుకు 27.5 లక్షల టన్నుల ముడి చమురు ఉత్పత్తవుతుందని అంచనా. సౌరాష్ట్ర కటియాలో లక్ష్యమయ్యే ముడి చమురును శుద్ధిచేసేందుకు నున్మతి, బరౌనీల వద్ద చమురు శుద్ధి కర్మాగారాల నిర్మాణం పూర్తిచేసేందుకూ, కాంబేలోనూ, తదితర ప్రాంతాలలోనూ అదనముగా ముడి చమురు ఉత్పత్తి చేసేందుకుగాను చమురు గనులలోనూ యింకా అన్వేషణ సాగించేందుకూ ఏర్పాట్లు జరుగుతాయి.

పారిశ్రామిక రంగంలో తలపెట్టిన మరికొన్ని ముఖ్యమైన లక్ష్యాలు:

	సాలుసరి ఉత్పత్తి 1960-61	1965-66
అల్యూమినియం- (వేలటన్నులలో)-	17.0	75 0
సిమెంటు- (మిలియను టన్నులలో)-	8.8	13.0
కాగితం- (వేల టన్నులలో)-	320.0	700.0
గంధకి కామ్లము-(వేల టన్నులలో)-	400.0	1250.0
కాస్టిక్ సోడా- (వేల టన్నులలో)-	125 0	340.0
చక్కెర-(మిలియను టన్నులలో)-	2.5	3.0
నూలు వస్త్రాలు-(మిల్లుబట్టలు)- (మిలియను గజాలలో)-	5000.0	5800.0
సైకిళ్ళు-వ్యవస్థీకరించబడినరంగం-(వేలలో)-	1050.0	2000.0
కుట్టు మిషన్లు-(వేలలో)-	300.0	450.0
మోటారు బళ్ళు	53500.0	100,000.0

గ్రామ పరిశ్రమలూ, లఘు పరిశ్రమలూ

వికేంద్రీకృతమైన రంగంలో వస్త్రాల ఉత్పత్తి 1960-61 లో 261 కోట్ల గజాలనుంచి 1965-66 లో 350 కోట్ల గజాలకు పెంపొందింద తలపెట్టబడింది. ద్వితీయ ప్రణాళికలో పారిశ్రామిక వాడల సంఖ్య 60 కాగా, తృతీయ ప్రణాళికలో వాటి సంఖ్య 360 కి హెచ్చగలదని అంచనా.

విద్యుదుత్పాదన

విద్యుదుత్పాదన శక్తిని ద్వితీయ ప్రణాళిక ఆఖరున 58 లక్షల కిలోవాట్లనుంచి తృతీయ ప్రణాళిక ఆఖరున ఒక కోటి 18 లక్షల కిలోవాట్లకు పెంపొందించ తలపెట్టబడింది. ఈ కార్యక్రమంలో అణుశక్తిద్వారా 8 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తిచేసే పథకం కూడా చేరివుంది. తృతీయ ప్రణాళికా కాలంలో అదనముగా 15వేల పట్టణాలకూ, గ్రామాలకూ విద్యుద్దీప సౌకర్యం కల్పించబడుతుంది దానితో, విద్యుత్సౌకర్యంగల పట్టణాల గ్రామాల సంఖ్య 34 వేలకు పెరుగుతుంది.

ఆరోగ్య, విద్యా, రవాణా రంగాలు

1960-61 లో రైల్వేలు 16 కోట్ల 20 లక్షల టన్నుల సరుకు రవాణా చేస్తే, 1965-66 లో అవి దాదాపు 23 కోట్ల 50 లక్షల టన్నుల సరుకు రవాణా చేయగలవని ఆశించబడుతోంది. 1200 మైళ్ల నిడివైన కొత్త రైలు మార్గాలు నిర్మించబడతాయి. రోడ్ల అభివృద్ధి కార్యక్రమం క్రింద సిమెంటు, తారు రోడ్ల నిడివిని 1960-61 లో 144000 మైళ్ళ నుంచి 1965-66 లో 164000 మైళ్ళకు పెంచాలని తలపెట్టబడింది. రోడ్డు రవాణా సౌకర్యాల విస్తరణ ప్రధానముగా ప్రైవేటు రంగంలోనే సాగుతుంది. వాణిజ్య రంగంలో ఉపయోగించే శకటాల సంఖ్య దాదాపు రెండు లక్షల నుంచి దాదాపు మూడు లక్షలకు పెరుగుతుందని అంచనా. నౌకల టన్నేజిని దాదాపు మరో రెండులక్షలకు పెంచాలని లక్ష్యం. ద్వితీయ ప్రణాళిక ఆఖరయ్యే నాటికి నౌకల టన్నేజి 9 లక్షలు వుంటుందని అంచనా.

6-11 ఏళ్ళ మధ్య వయస్కులకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యా సౌకర్యాలు కల్పించాలని తలపెట్టబడింది. పాఠశాలలకు వెళ్లి చదువుకునే బాలల సంఖ్య 6-11 వయోవర్గంలో 60 నుంచి 80 శాతానికి, 11-14 వయోవర్గంలో 23 నుంచి 50 శాతానికి, 14-17 వయోవర్గంలో 12 నుంచి 15 శాతమూ పెరుగుతుందని అంచనా. పాఠశాలలో చదువుకొనే మొత్తం విద్యార్థుల సంఖ్య 1960-61 లో 41 మిలియన్లనుంచి 1965-66 లో 60 మిలియన్లకు పెరుగుతుంది.

ఇంజినీరింగు కళాశాలలూ, పాలిటెక్నిక్ సంస్థలలో స్థానాల సంఖ్య ద్వితీయ ప్రణాళిక ఆఖరు నాటికి 37,200 నుంచి తృతీయ ప్రణాళిక ఆఖరునాటికి 58,500కు పెరుగుతుంది.

రిజిస్టర్డు డాక్టర్ల సంఖ్య 84,000 నుంచి 108,000 కూ, అనుపత్రుల, డిస్పెన్సరీలసంఖ్య 12,600నుంచి14,600 వరకూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సంఖ్య 2900 నుంచి 5000 వరకూ పెరుగుతుంది. కుటుంబ నియంత్రణ చికిత్సా కేంద్రాల సంఖ్య 1800 నుంచి 8200 కు హెచ్చుతుంది.

స్థానికాభివృద్ధి కార్యక్రమాలు

గ్రామ ప్రాంతాలకు కొన్ని కనీస సౌకర్యాలు వుండేటట్లు తృతీయ ప్రణాళికలో స్థానికాభివృద్ధి కార్యక్రమం చేర్చారు అవి యివి:- 1. తగినంతగా మంచినీటి సప్లయి, 2. ప్రతి గ్రామాన్నీ దగ్గరలో వున్న మెయిన్ రోడ్‌తోనూ, లేదా రైలు స్టేషనుతోనూ కలిపే రోడ్డుల నిర్మాణం, 3. గ్రామ పాఠశాలా భవనం, ఆది కమ్యూనిటీ కేంద్రంగానూ, గ్రామ గ్రంథాలయంగానూ కూడా పని చేయాలి.

ప్రణాళిక పెట్టుబడి, వ్యయం

పై లక్ష్యాల సాధనకు తృతీయ ప్రణాళికా కాలంలో మొత్తం రూ. 10,200 కోట్ల పెట్టుబడి పెట్టాలని యీ ముసాయిదాలో నిర్దేశించబడింది. ఇందులో రూ. 6,200 కోట్లు పబ్లిక్ రంగంలోనూ, రూ. 4,000 కోట్లు ప్రైవేటు రంగంలోనూ, పబ్లిక్ రంగంలో మొత్తం ఖర్చు రూ. 7250 కోట్లు.

4 వ ప

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

శుక్రవారం జులై 8

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి, 7-40 గాంధీకథ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండిరిలే), 1-00 హిందీలో స్త్రీలకార్యక్రమము, 1-30 రంగరావు కాదంబరి:ఖయాల్, 1-50 తె-వా, 2-00 పన్నాలాల్ ఘోష్: వేణువు, 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (హిందీ), 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

3-45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 4-15 ప్రసార సమాప్తి

సా॥6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూ కార్యక్రమం,6-45ఘజల్ 7-00 తె-వా 7-15 గాంధీకథ (హిందీ), 7-30 మదరాసు వలె 9-00ఆం-వా, 9-15ఉ-వా 9-30 ప్రేమేంద్ర మిత్ర జ్ఞాపకాలు: ప్రసంగము, 9-45జీనత్ బేగమ్:ఘజల్ 10-00 రంగరావు కాదంబరి:ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

42 02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-45 ప్రసారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 ఎస్. పద్మ, ఎస్. రాజకుమారి, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 వీణ: నిలయ విద్వాంసుడు, 2-20 ఎమ్.ఎస్. మహాదేవన్, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 విజయవాడ వలె, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె, 7-40 గాంధీకథ (హైదరాబాద్ నుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 నిరాఘాటం శ్రీరామకృష్ణశాస్త్రి:వయొలిన్, 1-30 శాస్త్రీయ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 శ్రోతలు కోరిన పాటలు, 3-45 మాధ్యమికపాఠశాలలకు, 4-15 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మద్రాసు వలె, 9-00 ఆం-వా, 9-15 గోపాలి నాటిక రచన: జి. ఆంజనేయులు, 9-30 హైదరాబాద్ వలె, 9-45 నిరాఘాటం శ్రీరామకృష్ణశాస్త్రి:వయొలిన్, 10-30వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నగర వార్తలు

పద్మశాలి హాస్టలు

1-8-1960 నుండి ప్రారంభమగు హైద్రాబాద్ పద్మశాలి హాస్టల్లో ఉంటూ, ఉన్నత విద్య నభ్యసించు వారు మెట్రిక్ లేషన్ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు (హాస్టలు ప్రత్యేక అడ్మిషన్ ఫారాలపై) తమ దరఖాస్తులను జూలై 7 నాటి వరకు అందించవలయును. హాస్టలునుండి ఆర్థిక సహాయము కోరు విద్యార్థులు తమ స్థానిక చేనేత సహకార సంఘాలనుండిగాని, చేనేత కాంగ్రెస్ అధికారులనుండిగాని, రెవిన్యూ శాఖాధికారులనుండి విధిగా తమ ఆర్థిక స్థితిగతులకు సంబంధించిన వివరములను తెలియచేస్తూ,ధృవీకరణ పత్రములను దరఖాస్తుతో పాటు జతపరచవలయునని కార్యదర్శి శ్రీ బి. శ్రీరాములు వ్రాస్తున్నారు. ...—

వాతావరణవార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్

ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జూలై 6

(వల్లా ఒక్కంటికి 120 శేర్లు)

దొడ్డు బియ్యం	59-0-0 61-0-0
సెంబర్లు కొ॥	62-0-0 66-0-0
సాంబర్లు పా॥	
కొత్తసాంబర్లు	74-0-0 77-8-0
నూకలు	36-0-0 47-0-0
వరంగల్ సాం. పా॥	
కందులుపెద్దవి కొ॥	51-0-0 54 0-0
కందులుచిన్నవి కొ॥	44-0-0 48-0-0
మినుములు	53-0-0 56-0-0
సెనగలు	49-0-0 49-12-0
తెల్లం	50-0-0 60-0-0
పెసళ్ళు కొ॥	50-0-0 54-8-0
తెల్లజొన్నలు	50-0-0 52-0-0
పచ్చజొన్నలు	47-0-0 48-12-0
మిరపకాయలు	240-0-0 280-0-0
పసుపు	125-0-0 128-0-0
ఉల్లిగడ్డ కొ॥	10-0-0 14-0-0
చింతపండు కొ॥	85-0-0 90-0-0
నల్లవులువలు	39-0-0 41-0-0
తెల్లనువ్వులు	125-0-0 139-0-0
సద్దలు	45-0-0 46-0-0
పెద్ద కందిపప్పు	76-0-0 78-0-0
చిన్న కందిపప్పు	64-0-0 68-0-0
సెనగపప్పు	59-0-0 60-0-0
పెసరపప్పు	72-0-0 74-0-0
మినుప పప్పు	74-0-0 76-0-0
ఆముదాలు	76-0-0 78-0-0
లంకపిండి	51-0-0 52-0-0
ఇలాతికాయ చి॥	68-0-0 70-0-0
యెర్రనువ్వులు	115-0-0 122-0-0
యెర్రబొబ్బర్లు	53-0-0 54-0-0
(12 శేర్ల మణుగు)	
అల్లం	8-8-0 9-8-0
యెల్లిగడ్డ	5-0-0 7-0-0
పల్కూనూనె	20-14-0
ఆలుగడ్డ	4-8-0 4-10-0
(16 శేర్ల మణుగు)	
ధనియాలు	
బన్సిగోధుమలు	
కుస్మలు	

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము.గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4990

హైద్రాబాద్, జూలై 6

బంగారం	128-12-0
ఆశోక్ చీఫ్	129-0-0
సవరన్	86-0-0
వెండి 100 తు॥	216-0-0
చిల్లర తు॥ 1 కి	2-8-0

రష్యా ఆతిథ్యంపట్ల డా॥ ప్రసాద్ హర్షం

15 రోజుల సోవియట్ పర్యటన తర్వాత రాష్ట్రపతి ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, జూలై 6

సోవియట్ రష్యాలో 15 రోజుల సౌహార్ద పర్యటన తరువాత భారతాధ్యక్షుడు డా॥ రాజేంద్ర ప్రసాదు నిన్న యిచటికి తిరిగి వచ్చారు. పాలంవిమానాశ్రయంలో ఆయన నీల్‌గిరి రాణి అనే విమానం దిగుచుండగా అచటచేరిన జనసమూహం హర్షధ్వానాలు చేశారు. భారత ఉపాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ పుష్పగుచ్ఛాన్ని ఆయనకు సమర్పిస్తూ ప్రెసిడెంటుకు మొదట స్వాగతం చెప్పారు. తర్వాత ఢిల్లీ కార్పొరేషన్ మేయర్ శ్రీ శ్యామ్‌నాథ్ ప్రెసిడెంటుకు పుష్పహారాన్ని వేశారు. డా॥ రాజేంద్ర ప్రసాద్‌కు స్వాగతం చెప్పుటకు అచట చేరిన వారిలో కేంద్ర మంత్రులు, రాయబారులు, ఉన్నతాధికారులు కలరు. తమ సోవియట్ పర్యటన గురించి చెప్పవలసినదిగా పత్రికా ప్రతినిధులు కోరగా, "నా పర్యటన చాల ఆనంద దాయకమైనది. నేను చాల విషయాలు ప్రత్యక్షంగా చూచుటవలన కొన్ని విషయాలు నేర్చుకున్నానను కుంటున్నాను. అచటి ప్రజలకు అతిథి సత్కారాలు చేయుట బాగా తెలుసు, మన దేశీయులపట్ల వారికి అత్యంత ఆదరాభిమానము కలదు. ప్రపంచ శాంతిపట్ల, తదాశయ కృషిపట్ల వారు తమ ఔత్సుక్యాన్ని తెలిపారు"ని డా॥ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోవియట్ యూనియన్ నుండి ఢిల్లీకి ప్రెసిడెంటును తీసికొనివస్తున్న ఏర్ ఇండియా ఇంటర్ నేషనల్ భారత సరిహద్దు చేరగానే భారత విమానదళ జెట్ విమానాలు దానికి ఎదురువెళ్లి దాన్ని తీసికొని వచ్చినవి. ఆ విమానం పాలం విమానాశ్రయం చేరగానే జెట్ విమానాలు కొన్ని తూర్పు వైపు, కొన్ని పడమటివైపు చిలిపోయినవి. ప్రెసిడెంటు ప్రసాద్ విమానం దిగుచుండగా 21 శతఘ్నులు ప్రేలినవి. తర్వాత డా॥ ప్రసాద్ సైనిక వందనము స్వీకరించారు. తర్వాత రాయబారులతో కరచాలనం చేశారు. ఈ పర్యటనలో డా॥ ప్రసాద్ వెంట కేంద్ర మంత్రి శ్రీ జగజీవనరామ్, విదేశ వ్యవహారాల కార్యదర్శి శ్రీ ఎస్. దత్ ఉన్నారు.

క్రుశ్చేవ్‌కు సందేశం

విమానంనుండి సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌కు డా॥ రాజేంద్ర ప్రసాద్ ఈ దిగువ సందేశం పంపారు: "మీ దేశంలో 15 రోజులపాటు చిరస్మరణీయమైన పర్యటన తర్వాత గృహోన్ముఖునైన ఇప్పుడే తాష్కెంట్ నుండి బయలు దేరాను సోవియట్ పర్యటన సందర్భంలో నాకు హృదయపూర్వక స్వాగత మొసగినందులకు మీకు, మీ ప్రజలకు నాహార్దిక కృతజ్ఞతలు.ఇప్పుడు నాకు మీఆదర్శాలపట్ల, మీ విజయాలపట్ల సుస్పష్టమైన గ్రహింపు కలిగినది. మీ కృషి సఫలమగుగాకయని, మీ ప్రజలకు శాంతి, సౌఖ్యాలు చేకూరాలని నేను కోరుచున్నాను."

ఆహార స్వయం సమృద్ధతకు దీక్షపూనాలి

కేంద్రమంత్రి పాటిల్ ప్రకటన

బెంగుళూరు, జులై 6

రైతు మొదలుకొని ఆహార మంత్రులవరకు ప్రతిఒక్కరుతమబాధ్యతల సరిగా నిర్వర్తించిన మూడవ ప్రణాళికాంతంవరకు ఆహార స్వయం సమృద్ధతా సాధన తథ్యమని కేంద్ర ఆహారమంత్రి ఎస్.కె.పాటిల్ పేర్కొన్నారు.

దేశం ఆహారస్వయం సమృద్ధతా సాధనకు దీక్ష తీసుకోవాలన్నారు.

నేపాల్ సైనికుని మృతదేహం అప్పగింత

చైనీస్ సైనికులచే

ఖాట్మండు, జూలై 6

ముస్తాంగ్ సమీపంలో నేపాల్ టిబెటు సరిహద్దువెంట మంటిబీ వద్ద చైనాసైనికులచే చంపబడిన నేపాల్ సైనికుడు సుబేదార్ రామ్‌ప్రసాద్ భౌతికకాయం చైనీస్ సైనికులచే నేపాల్‌కు అప్పగించబడినది.

ఈ ముస్తాంగ్ సంఘటనలో చైనీయులు పట్టుకున్న యితర నేపాల్ సైనికులను వారిగుర్రాలు మరియు యితర సామానతో విడుదల చేశారు.

రాకపోకలు

పర్యటనలకు వెళ్లే మంత్రులంతా 11 వ తేదీ నాటికి రాజధానిలో హాజరు

ముఖ్య మంత్రి శ్రీ డి.సంజీవయ్య, జూలై 9 వ తేదీ రాత్రి బయలుదేరి కర్నూలు వెడతారు. తిరిగి జూలై 11 వ తేదీ ఉదయం రాజధాని చేరుకుంటారు.

ఆర్థిక, న్యాయ శాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి: జులై 9వ తేదీ రాత్రి బయలుదేరి విజయవాడ వెడతారు. అక్కడినుండి గుంటూరు వెళ్ళి టుబాకోగోష్ఠికి హాజరై, జులై 11 వ తేదీ ఉదయం హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఆహారము, వ్యవసాయం, కార్మిక శాఖలమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి జులై 8వ తేదీ రాత్రి బయలుదేరి కర్నూలు వెడతారు, అక్కడినుంచి కోడుమూరు, నంద్యాల గుంటూరు, విజయవాడ పర్యటించి జూలై 11 వ తేదీ ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

హైద్రాబాద్ హౌసింగ్ బోర్డు

ప్రతినెలా 5వ తేదీన సమావేశ మవాలని నిర్ణయం

హైద్రాబాద్, జులై 6

హైద్రాబాద్ హౌసింగ్ బోర్డు తొలి సమావేశం బషీర్‌బాగ్‌లోని దాని కార్యాలయ ఆవరణలో చైర్మిన్ శ్రీ ఎ. రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగినది.

ఈ సమావేశానికి శ్రీ కె. అచ్యుతరెడ్డి ఎం.ఎల్.ఎ. (ప్రాంతీయ కమిటి చైర్మన్) మఖ్దూమ్ మొహియొద్దీన్ ఎం. ఎల్. సి. శ్రీ ముప్పన రామారావు (ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ అధ్యక్షుల చాంబర్ అధ్యక్షుడు) బాలాప్రసాద్ (బిల్డింగ్స్ చీఫ్ ఇంజనీర్) హాజరయినారు.

చైర్మన్ హౌసింగ్ బోర్డు నిర్వహించాల్సిన పనిని వివరించారు. ప్రతి నెల 5 వ తేదీన సమావేశ మవాలని బోర్డు నిర్ణయించినది.

రాజ్‌కోట్‌లో వరదలు

24గురి మృతి, 1500 పశువుల నష్టం, 1370 ఇండ్లు కూలిపోవుట

రాజ్‌కోట్, జులై 6

ఇచటి కందిన అధికార అంచనాల ప్రకారం గత శనివారం నాడు సంభవించిన వరదలలో రాజ్‌కోట్ డివిజన్‌లోని రాజ్‌కోట్, జునాగఢ్ జిల్లాలలో 1870 ఇండ్లు కూలినవనీ; గొఱ్ఱెలు మేకలు కలుపుకొని 150 పశువులు కొట్టుకపోయినవనీ తెలుస్తున్నది. ఈ కారణంగా రెండు జిల్లాలలోను నిరాశ్రయులైన ప్రజలసంఖ్య 4,300 లని ఆ అంచనాలవల్ల తెలియుచున్నది. జునాగఢ్ జిల్లాలో 8 గురు మునిగిపోయినారనీ వరదలో కొట్టుకపోయిన 14 గురితో కలిపి రాజ్‌కోట్ జిల్లాలో 16 గురు చనిపోయారని తెలుస్తున్నది.

లఢక్ సరిహద్దు ప్రాంత పరిశీలన

ప్రధాని నెహ్రూచే 8 గంటల పాటు

శ్రీనగర్, జూలై 6

నిన్న ఉదయం దాదాపు నాల్గు గంటలసేపు ఇండో-టిబెటు సరిహద్దును విమానంద్వారా ప్రధానినెహ్రూ పరిశీలించారు.

నేషనల్ కాన్ఫరెన్సు కార్యకర్తల సమావేశములో ప్రసంగిస్తూ తమ కాశ్మీర్ పర్యటన ప్రధానోద్దేశ్యం లఢక్‌ను సందర్శించడమేనని గత సంవత్సరం లేక అంతకు ముందునుండి ఈ సరిహద్దులో కొన్ని దాడులు జరిగి మన భూభాగం విదేశీ ఆక్రమణ క్రిందికి పోయిందని అన్నారు. సరిహద్దుల రక్షణకు తగుచర్యలు తీసుకోబడుతున్నాయన్నారు.

మహబూబ్‌నగరం జిల్లా కాంగ్రెసు కార్యదర్శి

మహబూబ్ నగరం, జులై 6

మహబూబ్ నగరం జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె.కె. రెడ్డిని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సిద్ధబ్బిగప్ప నామినేట్ చేశారు.

కేంద్ర ఉద్యోగుల సమ్మె అవాంఛనీయం

ప్రజలు దీనికి హర్షింప బోరని ప్రధాని నెహ్రూ

శ్రీనగర్, జులై 6

కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెకు తలపడుతుండటం తప్పుడు చర్య అని ప్రధాని నెహ్రూ ఇక్కడ అన్నారు. ఈ సమ్మె జరిగినచో ప్రజలు హర్షింపరని దీనిలో పాల్గొనబోరన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించినప్పుడు కేంద్ర ఉద్యోగుల సమ్మె విషయంగూడా ప్రస్తావనకు తెచ్చారు. రైల్వేలలో 11 లక్షల మంది పోలిగ్రాఫ్స్ శాఖలో 6 నుండి 7 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారని రైల్వేల లాంటి కీలక సర్వీసుల ఉద్యోగులు సమ్మె చేసే పక్షంలో దేశపు ఉత్పత్తి ఎంతగా దెబ్బతినగలదో ఊహించాలన్నారు. బొగ్గు తదితర ముడి సరుకులు దొరకక పెక్కు ఫ్యాక్టరీలు మూత పడవలసి రాగలదన్నారు.

ప్రభుత్వ ఖజానా కేవలం ఉద్యోగులకు వేతనాలు ఇచ్చుటకే లేదని ప్రజాధనం ఉత్పత్తి కార్యక్రమాలకు ఉద్దేశించ బడినదని ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నో అంశాలను దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు.

రు. మూడుకోట్ల ఋణ సేకరణ

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు సంకల్పం

హైద్రాబాద్, జులై 6

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని విస్తరింపచేసే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిబోర్డు మూడు కోట్ల ఋణాన్ని సేకరించ సంకల్పించినది.

గ్రామాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడంలో ఆంధ్రప్రదేశ్ మిగతా రాష్ట్రాలకన్నా వెనుకబడి ఉన్నది. రాష్ట్రంలోగల 20 వేల గ్రామాలలో మూడు వేల గ్రామాలకు రెండవ ప్రణాళికాంతం వరకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని నిర్ణయించబడినది. వ్యవసాయ అవసరాల కొరకై గ్రామీణ ప్రాంతాలవారు విద్యుచ్ఛక్తి సరఫరాను కోరుతున్నారు. రాష్ట్రవిద్యుచ్ఛక్తిబోర్డు ఇందుకై ఒక సమగ్రమైన పథకాన్ని సిద్ధంచేసినది.

లయోలా కాలేజివద్ద ప్రభుత్వ ఆస్పత్రి

హైద్రాబాద్, జులై 6

విజయవాడలో రాష్ట్రప్రభుత్వం నిర్మింపబోయే 500 పడకల ఆస్పత్రి లయోలా కాలేజి సమీపంలోగల గన్నవరం రోడ్డువద్ద స్థలం ఎన్నిక చేయబడినది. ఈ ఆస్పత్రి రు. 25 లక్షలతో నిర్మింపబడుతుంది. వర్తమాన సంవత్సర బడ్జెటులో రు 5 లక్షలు కేటాయింపబడినవి.

దుకాణాలు వ్యాపార సంస్థలచట్ట సవరణ

బిల్లు ప్రతిపాదింపబడే ముందు త్రైపాక్షిక సమావేశం జరుపడానికి నిర్ణయం

హైద్రాబాద్, జులై 6

ఆంధ్రప్రదేశ్ వ్యాపార సంఘాల కాన్‌ఫెడరేషన్ ప్రతినిధివర్గం దీని అధ్యక్షుడు శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త ఎం. ఎల్. ఎ. నాయకత్వాన కార్మిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిని కలసి దుకాణాలు వ్యాపార సంస్థల చట్టానికి తేనున్న సవరణలగూర్చి చర్చించినది.

దుకాణ ఉద్యోగుల సంఘం దుకాణాల యజమానుల సంఘం మరియు ప్రభుత్వ ప్రతినిధుల త్రైపాక్షికసమావేశం ఈ నెల మధ్యలో ఏర్పరచి ఈ చట్టానికి తేబోయే సవరణల గూర్చి చర్చించాలని నిర్ణయింపబడినది. ఈ సమావేశంలో ఈ చట్టాన్ని గూర్చి దీనికి సంబంధించిన అభిప్రాయాల గ్రహించిన తర్వాతనే శాసనసభలో సవరణబిల్లు ప్రతిపాదింపబడగలదని కార్మిక మంత్రి హామీ ఇచ్చారు.

సమితిలో సోమాలియాకు సభ్యత్వం

న్యూయార్క్, జులై 6

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన సోమాలియా రాజ్యానికి భద్రతామండలి సంయుక్త రాజ్యసమితి సభ్యత్వాన్ని ఇవ్వడానికి అంగీకరించినది.

గతవారం భద్రతామండలి రెండు ఆఫ్రికన్ రాజ్యాలు మలగాసెకుమాలికి సమితిసభ్యత్వాన్ని ప్రసాదించినది. సోమాలి 87వ సభ్యత్వ రాజ్యం కాగలదు.

అల్వాల సంస్కృత కళాశాల

కేంద్రం చేపట్టి నిర్వహించాలని అభ్యర్థన

హైద్రాబాద్, జులై 6

సంస్కృత విద్యా కేంద్ర సమితి ప్రతినిధివర్గం లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఈమధ్య ఇక్కడికి వచ్చినప్పుడు కలసి ఒక మెమోరాండమును అందజేసినది. అందు అల్వాలలోని సంస్కృత కళాశాలను కేంద్రప్రభుత్వం తీసుకొని నిర్వహించాలని కోరబడినది.

నేటి రాత్రి

తిరుమల పిక్చర్స్ వారి

సమాజం

డా॥ రాజసులోచన, గిరిజ, జగ్గయ్య, రేలంగి,

సాగర్

హైద్రాబాద్.

ఆటప్రారంభమునకు గంటపూర్వం రు. 8/-, 2-50, రు. 2-00

తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

రాజేశ్వర్

సికింద్రాబాద్.

ఆటలు: 2-00, 6-00, 9-30 గం॥

ఫమ్రియా విడుదల. (Trupix)

6 వ సంయుక్త వారం

కమల్ అమ్రోహీస్

దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి

రాయల్

హైద్రాబాద్.

నేడు 8 ఆటలు:

9-15, 6-15 మరియు 9-30.

మినర్వా

సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-15 9-30.

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

పీపుల్స్ ట్యుటోరియల్ కాలేజి

గన్‌ఫౌండ్రి, — హైద్రాబాదు.

టెలిఫోన్: 34936.

1960-61 విద్యాసంవత్సరమునకు ప్రవేశములు తరగతులు ప్రారంభించబడినవి. బాలికల తరగతులు 1960 జూలై 6 నుండి ప్రారంభించబడును. ఈ కాలేజీ పోస్టల్ మరియు అనుబంధించిన వర్గములకు అనుభవజ్ఞులు మరియు మంచి యోగ్యతలు గలవారిచే క్రమశిక్షణ నొసంగబడును శ్రీ అలీమహమ్మద్, ఎ. అల్లాదీన్ ఎం. ఎ. (ఎడిన్) విద్యా డైరెక్టరుగా పోస్టల్ వర్గమునకు శిక్షణ నొసంగుటకు ప్రత్యేకశాఖ యేర్పాటు చేయబడి యున్నది. మహిళా ఉపాధ్యాయినులతో బాలికలకు ప్రత్యేక తరగతులు గలవు.

ఆంధ్ర మెట్రిక్

7 లేక 8 తరగతులవరకు చదివిన బాలబాలికలకు ప్రారంభించ బడినది సులభమైన 5 సబ్జెక్టులు తీసుకొని 1961 మార్చిలో మెట్రిక్యులేషన్ ప్యాసవండి. మీడియం: తెలుగు, ఇంగ్లీషు, హింది మరియు ఉర్దూ.

మధ్యభారత్ ఇంటర్

(ఆర్ట్సు అండ్ కామర్స్)

1959 మార్చిలోగాని లేక పూర్వపుగాని తక్కువ మార్కులు పొంది లేక తరగతి పొంది మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసయినవారు యీ పరీక్షకు వెళ్లుటకు అర్హులు. పి. యు. సి. తప్పిన వారికి ఒక సంవత్సరము కలిసి వచ్చును.

అలీఘడ్ మెట్రిక్ & అలీఘడ్ పి. యు. సి.

పై పరీక్షలకు తరగతులు మామూలు ప్రకారము నడుపబడుచున్నవి.

గమనిక: గత సంవత్సరపు యీ కాలేజీ ఫలితములను 30-6-60 దక్కన్ క్రానికల్ పత్రికలో చూడనగును. ప్రాస్పెక్టసుకు 25 న. పై. పంపండి. మరియు నమ్మకముతో వెంటనే చేరండి

అలీమహమ్మద్. ఎ. అల్లాదీన్ ఎం. ఎ. (ఎడిన్) డైరెక్టర్ ఆఫ్ స్టడీస్.

ఎ. కె. ఇమాది ఎం. ఎ. ఎం. ఎస్. ఎస్. (హాలండ్) ప్రిన్సిపాల్.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (డామ్)

టెండర్ నోటీసు నెం: 16/TP3/60-61/30-6-60

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెటీరియల్ డివిజన్, నాగార్జునసాగర్ డామ్, విజయపురి, నార్తు, మిర్యాలగూడ తాలూకా, నల్గొండ జిల్లా ఆంధ్రప్రదేశ్‌చే 16-7-1960 సా॥ 4-0 గం॥ వరకు ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ ప్రాజెక్టులో రిజిష్టరయిన (బి) క్లాసు కంటాక్టర్లు, కేంద్రప్రభుత్వము లేక ఏతరరాష్ట్రాలు కంటాక్టర్లనుండి అయిన దిగువ సుదాహరించిన పనులకు సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సా॥ 4-15 గం॥ తెరువబడును.

టెండరు షెడ్యూళ్ళు మరియు ఇతర డాక్యుమెంట్లు పై వారి కార్యాలయము నుండి 11-7-60 నుండి 15-7-60 తేదీ వరకు సెట్టుకు రు. 2-04 చెల్లించిన పొందవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	చెల్లించవలసిన డిపాజిట్ పైకం	పూర్తి చేయ వలసిన కాలము	కంటాక్టు స్వరూపము
1.	ఎడమవైపు బండ్ల కర్వకాల్వరీల సమీపమున 40 టన్నుల శక్తి గల మ్యాగజైన్ నిర్మాణము.	రు. 700/-	3 మాసములు	లమ్‌సమ్

రచయితలకుసూచన

మా పత్రికలో ప్రచురణార్థము పంపబడు లేఖలనుగాని, వార్తలనుగాని, వ్యాసములనుగాని, ప్రకటనలనుగాని యీ కార్యాలయపు వ్యక్తుల పేరుతో పంపవద్దని కోరుచున్నాము. ఎడిటర్, గోలకొండ పత్రిక హైదర్‌గూడ, హైద్రాబాదు అని మాత్రమే వ్రాయవలెను.

మేనేజరు

గోలకొండ పత్రిక.

8 వసంయుక్త వారము

జగపతి పిక్చర్స్ వారి

అన్నపూర్ణ

కమల్ చిత్రా రాజరాజేశ్వరి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

(Nima) శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్ విడుదల.

5 వ మహత్తర వారం

మోడరన్ థియేటరు వారి

* అన్నా చెల్లెలు *

మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

మరియు లక్ష్మి-వరంగల్. తీరందాజ్-కరీంనగర్.

తదుపరిమార్పు:- భారత్-మహబూబ్‌నగర్.

(Nima) —పూర్ణారిలీజ్.

రేపు మ॥ 12-30 గం॥ గొప్ప విడుదల

వ్యక్తి తన జీవిత సర్వస్వము మరియు ప్రేమ అంకితము చేసింది. పసిబిడ్డను పెంచుటకేనా!

సూపర్ పిక్చర్స్

* బారూద్ *

డా॥ షేక్ ముక్తార్, కుమ్ కుమ్, హనీఇరాని, హీరాలాల్ ముక్రి మరియు నూతన నటుడు సుధీర్.

నిర్మాత &దర్శకుడు: ఆస్పి. సంగీతం: ఖయ్యాం.

జమ్ ఖుద్

హైద్రాబాద్.

శుక్ర, శని, ఆది 4 ఆటలు:

12-30, 3-30, 6-30, 9-30 గం॥

మనోహర్

సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు:

3-30, 6-30, 9-30 గం॥

(Nima) —రాజశ్రీ పిక్చర్స్ విడుదల.

తృతీయ ప్రణాళిక ముసాయిదా

(2 వ పేజి తరువాయి)

ద్వితీయ, తృతీయ ప్రణాళికల పెట్టుబడి, వ్యయాలు క్రింది పట్టికలో పొందుపరచబడ్డాయి:-

(కోట్ల రూపాయలలో)

	పబ్లిక్ రంగం ప్రణాళిక వ్యయం	పబ్లిక్ రంగం ఇప్పటి వ్యయం	పబ్లిక్ రంగం పెట్టుబడి	ప్రైవేటు రంగం	మొత్తం పెట్టుబడి
ద్వితీయ ప్రణాళిక	4600	950	3650	3100	6750
తృతీయ ప్రణాళిక	7250	1050	6200	4000	10200

(పబ్లిక్ రంగం నుంచి బదిలీచేసిన రూ. 200 కోట్ల సహాయం కాక)

ద్వితీయ ప్రణాళిక నాటి పెట్టుబడి విధానమే తృతీయ ప్రణాళికలో కూడా కొనసాగించబడుతుంది. ద్వితీయ, తృతీయ ప్రణాళికా కాలాలలో పబ్లిక్ రంగంలో వివిధ పద్దుల క్రింద వ్యయం ఎలా వుందో చూపే పట్టిక:-

(కోట్ల రూపాయలలో)

	వ్యయం ద్వితీయ ప్రణాళిక	వ్యయం తృతీయ ప్రణాళిక	శాతం ద్వితీయ ప్రణాళిక	శాతం తృతీయ ప్రణాళిక
1. వ్యవసాయం, చిన్న నీటి వనరులు	320	625	6.9	8.6
2. సమాజాభివృద్ధి, సహకారం	210	400	4.6	5.5
3. భారీ నీటి వనరులు, మధ్యరకం నీటివనరులు	450	650	9.8	9.0
4. పై 1, 2, 3ల మొత్తం	980	1675	21.3	23.1
5. విద్యుత్తు	410	925	8.9	12.8
6. గ్రామ, చిన్న తరహా పరిశ్రమలు	180	250	3 9	3.4
7. పరిశ్రమలూ, ఖనిజాలూ	880	1500	19.1	20.7
8. రవాణా, కమ్యూనికేషన్లు	1290	1450	28 1	20.0
9. పై 5,6,7,8 ల మొత్తం	2760	4125	60.0	56 9
10. సాంఘిక సేవా కార్యక్రమాలు	860	1250	18.7	17 2
11. ఇన్ వెంటరీలు	—	200	—	2.8
12. మొత్తం	4600	7250	100	100

ప్రస్తుతం ప్రతిపాదించిన కేటాయింపు శాస్త్రీయమైనదే. పబ్లిక్ రంగంలో అయ్యే మొత్తం ఖర్చు 7,250 కోట్లలోనూ, 'కేంద్రం రూ. 3,600 కోట్లూ, రాష్ట్రాలూ రూ. 3,650 కోట్లు వెచ్చిస్తాయి. రాష్ట్రాలకు కేంద్రం చేసే సహాయం రూ. 2,500 కోట్లని అంచనా వేయబడింది.

తృతీయ ప్రణాళికకు ఇరవులు

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మొత్తం పెట్టుబడి 6750 కోట్ల రూపాయలు. తృతీయ ప్రణాళిక పెట్టుబడి 10,200 కోట్లు రూపాయలు కావడంతో దేశీయ ఇరవులను సమకూర్చుకోడానికి ఎంతో పెద్ద ఎత్తున కృషి అవసరమౌతున్నది.

తృతీయ పంచవర్ష ప్రణాళిక, అంతకు ముందు రెండు ప్రణాళికల వలెగాక తక్కువ మొత్తం విదేశ మారకం ద్రవ్యంతో ప్రారంభం కావల్సివచ్చింది. దీనికితోడు వర్షిస్తున్న ధరల స్థాయి ద్వితీయ ప్రణాళిక ప్రారంభంలో ధరల స్థాయికంటె సూటికి 20 వంతులు ఎక్కువగా వున్నది. పైరెండు కారణాలదృష్ట్యా ప్రభుత్వ రంగంలోని పెట్టుబడుల విషయంలో ద్రవ్యోల్బణ పరిస్థితులు అతి కనిష్ఠ స్థాయిలో అదుపు చేయవలసిన అవసరం వున్నది.

ద్వితీయ ప్రణాళికా కాలంలో పబ్లిక్ రంగంలోని అనేక ప్రాజెక్టులు నిర్మాణ దశలోనే వున్నాయి. తృతీయ ప్రణాళికలో అవి పూర్తయి మిగులు ఫలితాలను సాధించగలవు. ఆ మిగుళ్ళ ద్వారా వచ్చే మొత్తాన్ని తిరిగిపెట్టుబడి పెట్టడానికి సద్వినియోగం చేసుకోవాలి. లోగడే కల్పించిన విద్యా, శిక్షణ సౌకర్యాల విస్తరణ కార్యక్రమం తృతీయ ప్రణాళిక కాలంలో మరింత ముందుకు సాగిరానున్న సంవత్సరాలలో ఆదనపు ఆదాయాన్ని సమకూర్చగలవు. కొత్త పరిశ్రమల స్థాపనకృషి, మేనేజిమెంటు వ్యవహారాలలో గణించిన అనుభవం, అలవర్చుకున్న నైపుణ్యం కూడా పెంపొందాయి.

తృతీయ ప్రణాళిక పెట్టుబడికి ప్రభుత్వరంగంలో సొమ్ము సమకూర్చడానికి తలపెట్టిన పథకం వివరాలు యీ క్రింది పట్టికలో యివ్వబడ్డాయి.

(కోట్లరూపాయలలో)

	ద్వితీయ ప్రణాళిక	తృతీయ ప్రణాళిక
1. ప్రస్తుత పన్నుల విధానం ప్రతిపదికగా రివిన్యూలో మిగిలే శేషం.	(—)100	350
2. ప్రస్తుత ప్రతిపదికపై రైల్వేలనుంచి వచ్చేసొమ్ము	150	150
3. ప్రస్తుత ప్రతిపదికపై ఇతర ప్రభుత్వ సంస్థలలోని మిగులుమొత్తం	పెరిగిన రైలుఛార్జీలు, రవాణాల రేవులుకలిపి పైనపేర్కొన్న ఒకటవ కాలములో చేరివున్నది	440
4. ప్రజలవద్దనుంచి ఋణం రిత్యా	800	850
5. చిన్న మొత్తాల పొదుపుఉద్యమంద్వారా	380	550
6. ప్రావిడెంట్ ఫండులు, అభివృద్ధి పన్నులు, ఉక్కుసహాయనిధి, చిల్లర పెట్టుబడి ఆదాయాలు	219	510
7. ఆదనపుపన్నులు, ప్రభుత్వ సంస్థల ఆదనపు ఆదాయాల పెంపుదల చర్యతోసహా	1000	1650
8. విదేశ సహాయంరిత్యా బడ్జెట్ లోచేరిన మొత్తం	982	2200
9 లోటుఆర్థిక విధానంద్వారా	1176	550
వెరశి	4600	7250

ఆదనపు పన్నులు

ఐదుసంవత్సరాల కాలంలోనూ 1650 కోట్ల రూపాయలను ఆదనపు పన్నులద్వారా సేకరించాలన్న లక్ష్యాన్ని ఈ ప్రణాళిక విజయవంతం కావాలంటే సాధించడం అత్యవసరం. భారతదేశంలో యిప్పుడు పన్నుల ద్వారా వస్తున్న మొత్తం ఆదాయం జాతీయాదాయంలో సూటికి 8.5 వంతులు. పన్నులలో మామూలు పెరుగుదల వచ్చే ఆదాయం, తృతీయప్రణాళికా కాలంలో తలపెట్టిన ఆదనపు పన్నులవల్ల వచ్చే ఆదాయాలవల్ల ఈ నిష్పత్తి ఇప్పుడునూటికి 11 వంతులు పెరుగవలసివున్నది. ప్రభుత్వం సాగిస్తున్న అభివృద్ధికృషి తీవ్రతర మయినందున పన్నులభారం విపరీతంగా పెరిగినదనడం సబబుకాదు. ఆదనపు పన్నుల మూలంగా 1650 కోట్ల రూపాయలను సేకరించడమంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుపన్నులవిధింపునకు అదనంగా కృషిచేయాలి. రాష్ట్రాలవంతు మొత్తంలో మూడింట ఒకవంతు.

ప్రత్యక్ష పరోక్ష పన్నుల పెరుగుదల, ప్రభుత్వ సంస్థల మిగులు ఆదాయాల పెంపుదల తృతీయప్రణాళికలో అవసరమవుతాయి. అయితే, కార్పొరేషన్ పన్నుల విషయంలో పన్నుల నిర్వహణ విధానాన్ని కట్టుబాటు చేయడం, కంపెనీ లెక్కలపై కన్నువేసి వుంచడం, పన్నుల ఎగవేతను అరికట్టడంద్వారా ఆదనపు మొత్తాలను సేకరించడం సాధ్యంకాగలదు ప్రత్యక్ష పన్నులూ, ప్రభుత్వసంస్థల ఉత్పత్తుల ధరల పెరుగుదలవల్ల ఆదనపు వ్యయం కాగలదు. అయితే మనం చేయదల్చిన త్యాగాలలో అవి కొన్నిగా లెక్కలోకి తీసుకోవాలి.

లోటుఆర్థిక విధానం వల్ల ద్రవ్యోల్బణ పరిస్థితి మరింత పెరుగుతుంది. అందువల్ల తృతీయ ప్రణాళికలో లోటుఆర్థిక విధానం రు. 550 కోట్లకే పరిమితం చేయాలని నిర్ణయించారు. ద్వితీయప్రణాళికలో అది 1175కోట్ల రూపాయలు.

విదేశమారకపు ద్రవ్యం

నేడు విదేశ మారకపు ద్రవ్యం తృతీయప్రణాళికలో 1900 కోట్ల రూపాయలుగా వుంటుంది. రెండు వందలకోట్ల రూపాయల విలువగల విడిభాగాలు, మొదలయినవి దేశములో భారీసరుకుల ఉత్పత్తికిగాను దిగుమతి చేసుకోవలసివున్నది. అందుకు ప్రణాళికలో ఏర్పాటు చేయాలి. ప్రణాళికకూ విడిభాగాల దిగుమతికీ 2100 కోట్లరూపాయల విదేశ మారకపుద్రవ్యం అవసరం కాగలదు.

ప్రణాళిక అవసరాలు లెక్కలోకి తీసుకోకపోయినా, ప్రస్తుత అంచనాలనుబట్టి చెల్లింపుల పరిస్థితి తృతీయ ప్రణాళికాకాలంలో తిరిగి యివ్వవలసినపెట్టుబడులు, వడ్డీ మొత్తాలదృష్ట్యా 500కోట్ల రూపాయలు తరుగు పర్చవలదు. ఆ విధంగా తృతీయ ప్రణాళికా కాలంలో విదేశమారకపు ద్రవ్యం 2300 కోట్ల రూపాయలు కావాలి. అమెరికానుంచి పి. యల్. 480 క్రింద లభించే 600 కోట్ల రూపాయల సహాయంపై 2600కోట్లకు చేర్చవలసివున్నది. ఈ ప్రతిపదికపై తృతీయ ప్రణాళికా కాలంలో చెల్లింపుల శేషంలోటు 3200 కోట్ల రూపాయలుగా ఉండగలదు. అవసరమైన విదేశ సహాయం సేకరణ విషయంలో ఎంతమొత్తంలభించేదీ నిర్ధారణగా చెప్పడానికి వీలులేదు. అందువలన విదేశ సహాయం విషయంలో కనుచూపు మేరలో కన్పించే వచ్చేమొత్తాన్నిబట్టి విదేశమారకపు వ్యయాన్ని నిర్ణయించుకోవాలి.

ప్రయివేటు పెట్టుబడి

ప్రయివేటు రంగంలోని పెట్టుబడులు వ్యవస్థీకృతమయిన పరిశ్రమలూ గనులు, విద్యుచ్ఛక్తి, రవాణా పరిశ్రమలే గాక వ్యవసాయం, గ్రామ పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు, గ్రామ, నగర గృహ నిర్మాణ కార్యక్రమాలు మొదలయినవాటికి కూడా విస్తరించి ఉన్నాయి. ద్వితీయ-తృతీయ ప్రణాళికలలో ప్రయివేటురంగంలోని పెట్టుబడుల వివిధ స్థాయిలు ఈ దిగువ జాబితాలో వివరించబడ్డాయి.

(కోట్ల రూపాయలలో)

	ద్వితీయ ప్రణాళిక	తృతీయ ప్రణాళిక
1 వ్యవసాయం ఇరిగేషన్‌తోసహా	675	850
2. విద్యుచ్ఛక్తి	40	50
3. రవాణా	185	200
4. గ్రామ, చిన్నతరహాపరిశ్రమలు	225	325
5. పెద్దపరిశ్రమలు, మధ్యరకం పరిశ్రమలూ, గనుల పరిశ్రమ	700	1050
6. గృహ నిర్మాణం, ఇతర నిర్మాణ కార్యక్రమాలు	10.0	1125
7. ఇన్వెంటరీలకు	525	600
వెరశి	3300 *	4200 *

(* ప్రభుత్వ రంగంనుంచి సహాయం రిత్యా బదలాయించిన 200 కోట్ల రూపాయలతో సహా)

తృతీయ ప్రణాళికలో ప్రయివేట్ పెట్టుబడి ముఖ్యంగా పెద్దపరిశ్రమలు, మధ్యరకం పరిశ్రమల విషయములో 1050 కోట్లరూపాయలకు పెరుగగలదని ఆశించబడుతున్నది. ద్వితీయ ప్రణాళికలో ఆ మొత్తం 700 కోట్ల రూపాయలు ఇతర రంగాలలో పెట్టుబడుల పెరుగుదల స్వల్పముగానే ఉంటుంది. రైతులు, కళలు, చేతివృత్తుల వారు, వర్తకులు, చిన్నపరిశ్రమల ద్వారా ఆ మొత్తం మామూలుగానే సేకరించబడగలదు.

ప్రయివేటు రంగంలోని వారికి కలిగిన సదుపాయాలను వారికంటె చిన్న పారిశ్రామికులు మొదలయిన వారు వినియోగించుకొనేందుకుకృషి జరిపి ఆర్థికశక్తి ఒకచోటేకరుడుగట్టుకుపోకుండా ప్రాథమికదశల్లోనేచర్యలు తీసుకోవాలి.

(మొదటి పేజి తరువాయి)

రించి భూమి పరిమితి బిల్లు రెండో పఠనాన్ని ప్రారంభించాలని రాష్ట్ర శాసనసభ నేడు నిర్ణయించినది.

ప్రజాభిప్రాయములో యీ బిల్లు మొదట సర్క్యులేట్ చేయబడినప్పటికీ, యిప్పటికీ మార్పువచ్చిందని శ్రీ రాజగోపాలనాయుడు వాదించారు.

ఈబిల్లును తిరిగి సెలక్టు కమిటీకి నివేదించాలనే శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) ప్రతిపాదననుకూడ ఓటింగ్ లో 98—32 ఓట్లతో సభ త్రోసివేసింది.

బిల్లు క్లాజువారి పరిశీలన రేపు ప్రారంభ మౌతుంది.

ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థను నిషేధించాలి

అసెంబ్లీలో బస్వమాణయ్య అభ్యర్థన

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో స్వతంత్ర సభ్యుడు శ్రీ బస్వమాణయ్య ప్రస్తుతం పాకిస్తాన్ లో ఉన్న రజాకార్ నాయకుడు కాశిం రజ్వీ నెలకొల్పిన మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థను నిషేధించడానికి సకాలానికి తగు చర్యల్ని గైకొనకపోతే రాష్ట్రంలో మత సంఘర్షణలు పెరగగలవని హెచ్చరించారు. హైదరాబాదులో ముస్లిం రాజ్యాన్ని నెలకొల్పాలనే రజాకార్ ఆశయాన్ని రజ్వీ స్థానంలో సంస్థ అధ్యక్షుడైన ఓవాసీ కూడ వెలిబుచ్చాడని ఆయనన్నారు. మజ్లిస్ సంస్థ యిప్పుడు తెలంగాణా తాలూకాలకుకూడ శాఖల్ని విస్తరింపజేస్తున్నదన్నారు.

జూన్ 9 నాటి కోహిర్ కలతలలో 60మంది హిందువులు గాయపడినారనీ హిందువుల యిండ్లపై దాడి చేసి దోపిడి చేశారు.

హోంమంత్రి శ్రీ మందుముల నరసింగరావు దీనిపై ఒక ప్రకటనచేస్తూ పౌర్ణమిరోజున పంట రోజులలో ఊరేగింపుతీయడం తెలంగాణలో సాంప్రదాయకమన్నారు. కోహిర్ లో జరిగిన ఊరేగింపులోమసీదుఎదుట సంగీత వాద్యాల్ని నిలిపివేయాలని ముస్లింలు కోరిన సందర్భంలో ఒక హెడ్ కానిస్టేబిల్, 8మంది కానిస్టేబిల్స్ ఉన్నా ముస్లింలు రాళ్ళురువ్వడం వలన కలతలు ప్రారంభమైనవి. ఈ కలతలతో మజ్లిస్ కు సంబంధంలేదనీ, మహబూబ్ నగరం, షాద్‌నగర్ లలో మాత్రమే మజ్లిస్ శాఖలున్నవనీ అన్నారు.

రు. సింహద్వారాన్ని పెంచడానికి తగు నమూనా రూపొందించమని చీఫ్ టౌన్ ప్లానర్ కోరబడినారు. ప్రభుత్వం అంతిమనిర్ణయాన్ని గయికొనేముందు శ్రీ వి. ఎన్. రెడ్డిప్రభృతుల్ని సంప్రతిస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఈ థియేటర్ ను ఏ అమెరికాలోని నమూనాలోనోగాక మన భారతీయ సాంప్రదాయానుగుణంగా రూపొందిస్తారా?

విద్యామంత్రి: థియేటర్ ను హైద్రాబాద్ లో నిర్మిస్తున్నాం.

ఖాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరణ

నల్లగొండ జిల్లా చౌటుప్పల్ గ్రామంలో యిటీవలి అధిక వర్షాల వలన కలిగిన నష్టాన్ని గురించి నలుగురు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు నోటీసు యిచ్చిన వాయిదా తీర్మానానికి స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు నేడు అనుమతి నిరాకరించారు.

(ఆ ప్రమాదంలో నలుగురు పిల్లలు చనిపోయారు. చెరువుకు గండిపడి జూన్ 26 న అనేక యిండ్లు కొట్టుకొని పోయినవి.)

జూలై 12న మునిసిపల్ కార్పొరేషన్ బిల్లు

ఉభయ కార్పొరేషన్ల లీనీకరణకు

జూలై 12 వ తేదీన హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్ట సవరణ బిల్లు శాసన సభలో ప్రతిపాదించబడుతుందని స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

ప్రస్తుత చట్టం ప్రకారం ఉభయ కార్పొరేషన్లను లీనీకరణం చేయడానికి సికింద్రాబాద్ కార్పొరేషన్ సభ్యులలో మూడింట రెండువంతుల మంది ప్రతిపాదనను బలపరచవలసి ఉంది. ఆ అంశాన్ని తొలగించడానికే యీ సవరణ ఉద్దేశించబడింది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

రవీంద్రభారతి థియేటర్ నమూనా

కమిటీ కొన్నిమార్పుల్ని సూచించినదనీ, అవి పరిశీలించ బడుతున్నవనీ విద్యామంత్రి

హైదరాబాద్, జూలై 6

హైదరాబాదులో నిర్మించ సంకల్పించిన జాతీయ థియేటర్ "రవీంద్రభారతి" నమూనాలో మార్పులు సూచించడానికి నియమించబడిన కమిటీ కొన్ని సిఫార్సులు చేసిందని విద్యా మంత్రి శ్రీ పట్టాభిరామారావు నేడు రాష్ట్రశాసన సభలో ఒకప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు. అది జయప్రదమైతే యీ పథకం యితర జిల్లాలకు విస్తరింపజేయ బడుతుంది. ఐదేండ్లలో యీ పథకం క్రింద రు. 87 లక్షలు ఖర్చు చేయబడును.

శ్రీ వావిలాల: అమెరికాలో కాదుకదా? అందుకే మన సాంప్రదాయానుగుణంగా రూపొందిస్తారా? అని అడుగుతున్నాను.

విద్యామంత్రి: థియేటర్ను అందాల రాణిగా రూపొందిస్తాము.

పేకేజి పథకం అమలు

పేకేజి పథకాన్ని అమలు జరపడానికి ప్రభుత్వం పశ్చిమ గోదావరి జిల్లాను ఎన్నుకొన్నదని వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఒక ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు. అది జయప్రదమైతే యీ పథకం యితర జిల్లాలకు విస్తరింపజేయ బడుతుంది. ఐదేండ్లలో యీ పథకం క్రింద రు. 87 లక్షలు ఖర్చు చేయబడును.

తొలగించబడిన ఉద్యోగులు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శ్రీస్వర్ణ వేమయ్య ప్రశ్నకు జవాబిస్తూ పొదుపు సంఘ సిఫార్సుల అమలువలన సెక్రటేరియట్ శాఖలలో 152 గురిని తొలగించామనీ, 1957-59 నుండి 31-12-59 లోగా 5 గురు గజిటెడ్ 319 మంది నాన్ గజిటెడ్ ఉద్యోగుల్ని కొత్తగా నియమించామనీ అన్నారు.

అదే విధంగా యితర శాఖలలో 667 గురిని తొలగించి, 284 గురిని తిరిగి చేర్చుకోడం జరిగింది. 147 గురు గజిటెడ్, 1296 గురు నాన్ గెజెటెడ్ ఉద్యోగులు కొత్తగా నియమించబడినారు.

అడవుల ఆదాయం

అటవీ శాఖామంత్రి శ్రీ పళ్ళంరాజు శ్రీ వేమయ్య ప్రశ్నకు జవాబిస్తూ 1958-59లో రు. 2,61,66,000 1959-60 లో రు. 2,86,06,000 వివిధ అటవీ సంపదల ద్వారా వచ్చిందన్నారు.

ఒక సభ్యుడు: ఆ ఆదాయం మొత్తం ఆదాయమా లేక నికరాదాయమా?

అటవీ మంత్రి: మొత్తం ఆదాయం.

ప్రశ్న: నికరాదాయం ఎంతో చెప్పగలరా?

అటవీ మంత్రి: మొత్తం ఆదాయం నుండి ఎస్టాబ్లిష్ మెంట్ తదితర ఖర్చుల్ని తీసివేస్తే నికరాదాయం వస్తుంది. ఆ వివరాలు నాదగ్గరలేవు.

రాజకీయాలనుండి

శ్రీ ఎస్. బి. గిరి విరమణ

హైద్రాబాదు, జులై 6

ప్రజా సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. బి. గిరి రాజకీయాలనుండి పైదొలగి నిర్మాణకార్యక్రమాన్ని చేపట్టనున్నారు. వీరివయస్సు ఒకటితక్కువ నలుబది.

ఖమ్మం జిల్లా

హైద్రాబాద్, జులై 6

ఖమ్మంమెట్టు జిల్లా పేరును, పట్టణం పేరును "ఖమ్మం"గా మారుస్తూ ప్రభుత్వం ఆదేశించింది.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, జులై 6

ప్రారంభం	31. 05
ముగింపు	31. 05

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda printing Press Hyderabad A. P.

ప్రకటన

నా క్లయింట్ శ్రీమతి కమలా ఎమ్. రెడ్డిగారు, సికింద్రాబాద్ బేగంపేటలో సర్వే నెం. 182 లో గల సుమారు 7600 చ. గ. స్థలము దీనికి హద్దులు: ఉత్తరము శ్రీ సి.ఐ రెడ్డిగారిస్థలము మరియు సిమెంట్ రోడ్. దక్షిణము ఖాళీస్థలము. తూర్పు 29అడుగులరోడ్ మరియు ఫర్ హతుల్లాగారి బంగ్లా. పడమర శ్రీ ఎరిక్ మేరియట్స్ బంగ్లా యీ హద్దులలోగలదానిని నవాబ్ మన్‌సబ్‌జంగ్ బహదూర్, బేగంపేట, సికింద్రాబాద్ నుండి కొనుటకునిశ్చయించుకొని రు. 1000/- బయానా చెల్లించియున్నారు. పైన పేర్కొనబడిన స్థలమునకు ఎవరికైన ఏవిధమైన హక్కు లేక అభ్యంతరము వుండేయెడల ప్రకటన తేదీ నుండి వారము రోజుల లోపు దిగువ సంతకము చేసిన వారితో కలిసి సంప్రదించవలెను. తరువాత వచ్చు యెట్టి అభ్యంతరము అంగీకరించబడదు. ఇకముందు పైన స్థలముతో యేవిధమైన వ్యవహారములు జరుపకూడదని తెలియజేయనైనది.

(సం) ఎ. వి. రామానుజం,
అడ్వొకేట్,
258/A. మారేడ్‌పల్లి,
సికింద్రాబాద్-దక్కన్.

కస్టమ్స్ & సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టర్ కార్యాలయము పాండిచేరి

బహిరంగ వేలం అమ్మకము

క్లెయిమ్ చెయ్యబడని మరియు వళపరచుకోబడిన వస్తువులు కస్టమ్స్ హౌస్, పాండిచేరిలో 1960 జులై 12 వ తేదీ ఉ॥ 10-00 గంటలకు బహిరంగవేలములో అమ్మబడును. అమ్మకము పూర్తి అయ్యేవరకు యీ వేలం తరువాతి రోజులలో కూడా జరుపబడును. అమ్మకమునకుగల వస్తువులు, ఎమెరిపాడర్, పాలిషింగ్ కంపోజిషన్, సైకిల్ రిమ్స్, ఐరన్ క్లాడ్ స్విచెస్, బాత్ స్పాంజెస్, ఎలక్ట్రిక్ కుక్కర్, మెంథాల్ క్రిస్టల్స్, స్నేప్ ఫేజెసర్స్, నైలాన్ హెయిర్ నెట్స్, ప్లింట్ స్టోన్స్, సింథెటిక్ స్టోన్స్, గ్రైప్ వాటర్, క్లోవ్స్, నైలాన్ సాక్స్, నైలాన్ బటన్స్, ఎలక్సెల్ టైన్స్ మొదలగునవి. పూర్తి వివరములు తెలుసుకొనుటకు 8-7-60 నుండి కస్టమ్స్‌హౌస్, పాండిచేరి వారితో విచారణచేయవచ్చును.

DA-478(1)

ప్లాట్ల వేలం

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషనుచే మంజూరయిన "సీతాఫల్‌మండి" చిల్కలగూడలో 52 అడుగుల మెయిన్ రోడ్డు మీదగల 11 ప్లాట్లు 10-7-1960 ఉ॥ 9-00 గం॥ వేలం చేయబడును. యీ ప్లాట్లు మంచి వ్యాపార కేంద్ర మధ్యన అన్నిసౌకర్యములు గలిగియున్నవి.

సి. ఆర్. అండ్ సన్స్,
అక్షనీర్స్
కమాన్ షహీర్ బాటిల్,
గుల్జార్ హౌజ్.

S. S.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ లోని, గవర్నమెంట్ పాలిటెక్నిక్స్, మైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ మరియు సిరమిక్ ఇన్‌స్టిట్యూషనులలో ప్రవేశముకొఱకు ఆంధ్రప్రాంతపు నివాసులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరితేదీని 11-7-1960 వరకు పొడిగించనైనది. ఇన్‌స్టిట్యూషనుల ప్రిన్సిపాల్స్, ఒరిజినల్ ప్రకటనలో ప్రకటించబడిన ప్రకారము యీ దరఖాస్తులు 11-7-1960 సా॥ 5-0 గం॥ వరకు తీసుకోబడును.

సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
హైద్రాబాద్-(దక్కన్)

గొప్ప వేలం అమ్మకము

బ్రిగేడియర్, ఎ. ఒ సి. ఎస్. సి. పూనా, ఉత్తరువు ప్రకారము 18-7-1960 ఉ॥ 10-0 గం॥ సికింద్రాబాద్ వెహికల్ సబ్‌డిపోవద్ద, జీప్, షెవర్‌లెట్ ట్రక్కు, టైర్లు, వస్త్రములు, బ్యాటరీలు, మిస్‌లేనియస్ ఫెట్టస్ మరియు నాన్- ఫెట్టస్ మెటల్ స్క్రాప్ మొదలగు వస్తువులు వేలంలో అమ్మబడును వివరములకు సంప్రదించండి.

మెసర్స్: గుర్‌దత్‌సింగ్ బేంట్‌సింగ్
గవర్నమెంట్ అక్షనీర్స్;
251/1, నానాపేట, పూనా-2.

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

() గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మిసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవింద రామాయణము
సీతావియోగము (ఉత్తరాకాండ)
(డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సొమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజివేరే) } రూ. 2-00

మేనేజరు
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్ రోడ్, హైద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి
అలంకార్ చిత్రా సమర్పించు
సర్‌హద్
తా: దేవానంద్, సుచిత్రాసేన్, రాగిణి, అన్వర్, సజ్జన్,
జమ్‌ఖుద్ - హైద్రాబాద్.
అశోక్ హైద్రాబాద్. 3 ఆటలు: 3-00, 6-15, 9-45 గం॥
ప్యారడైజ్ (పర్‌కండిషన్‌డ్) సికింద్రాబాద్. 2 ఆటలు: 6-15, 9-45.
(Trupix) చిత్రకళాపిక్చర్స్ విడుదల.

రేపే ము॥ 12-00 గం॥ గొప్ప విడుదల
భారతీయ బాలికల కోర్కెలపై రేపే తమ ముద్ర వేయుచున్నారు.
రావల్ ఫిలిమ్స్
కాలేజీ - గర్ల్
తారాగణం:
* వైజయంతిమాల
* షమ్మికపూర్
* రాజ్‌మెహర
* పూర్ణిమ
* తబసుమ్
* నానాపాల్‌సీకర్
* ఓంప్రకాష్.

సంగీతం: శంకర్ జైకిషన్.
రచన: రాజేంద్రకృష్ణ.
దర్శకత్వం: టి. ప్రకాష్‌రావు.

దిల్‌షాద్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-0, 3-15, 6-15, 9-30
అజంతాలో (ఆదివారం 10) రాత్రి 1-00 గం॥ ప్రత్యేక ఆట.
అడ్వాన్సుగా మీ సీట్లను బుక్ చేసుకోండి.
(Nima) —ఛమ్రియా విడుదల.

హైద్రాబాద్ పాలిటెక్నిక్
ఖుర్షీద్ జాహీ బారాదరి
మొదటి సంవత్సరపు తరగతికి ప్రవేశముకొరకు ఎన్నికైన విద్యార్థుల జాబితా 6-7-1960 న నోటీసు బోర్డుపై పెట్టబడియున్నదని ఇందుమూలమున తెలియజేయనైనది.
ప్రిన్సిపాల్,
(మహమ్మద్ అబ్దుల్ కయ్యూమ్‌ఖాన్)

10 వ దిగ్విజయ సంయుక్త వారం
ఫిల్మాలయా అండ్ ఎస్. ముఖర్జీ వారి
లాఇన్ సిమ్లా
తా: జాయ్‌ముఖర్జీ, సాధన, అజ్రా, కిషోర్ సాహు, శోభన్ సమర్థ్.
ప్యాలెస్ హైద్రాబాదు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
అజంతా సికింద్రాబాదు 2 ఆటలు: 6-30, 9-30 గం॥
(Trupix) చిత్రకళా పిక్చర్స్ విడుదల.